# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 02, అక్టోబర్ 2025 16 పేజీలు





## మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ది గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. పడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం 04 00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసురమర్ధినిగా అలంకరించి పూజారాధనలు




## చెడుపై మంచి సాధించిన విజయానికి.. ప్రతీక

ప్రభాతవార్త, జనగామ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో దసరా పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ, దేవీ నవరాత్రులు, ఆ తర్వాత దసరా పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తెలంగాణ ప్రజలు వీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో ఆనందోత్సవాలతో దసరా పర్వదినాన్ని జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. కొత్త దుస్తులను కొనుగోలు చేసుకున్నారు. నేడు సాయంత్రం సెమీ పూజ కూడా నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరూ ఈ పూజలో పాల్గొంటారు. ఈ మేరకు షమీ పూజ నిర్వహణ గాను ఆలయాలలో, పలు ప్రాంతాలలో ఏర్పాట్లు చేశారు. హిందువుల ముఖ్యమైన పండుగ దసరా. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయదశమి కలిపి దసరా అంటారు. శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ దసరా.

- శక్తి ఆరాధనకు అధిక ప్రాధాన్యత
- పాండవులు జమ్మి చెట్టుపై పెట్టిన ఆయుధాలు తిరిగి తీసిన రోజు
- షమీ పూజకు ప్రాధాన్యత
- మహిషాసుర రాక్షసుడి సంహారం
- షమీ పూజతో శని దోష నివారణ, అపరాజితాదేవి అనుగ్రహం

ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని కూడా అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కాబట్టి ఆ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతి దేవిని తర్వాత మూడు రోజులు లక్ష్మీదేవిని ఆ తర్వాత మూడు రోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. రాముడు రావణుని పై గెలిచిన సందర్భం తోపాటు పాండవులు వనవాసం వెళ్తూ




## రెండు విడతలుగా ఎన్నికలు

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా










## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి..)

జమ్మిచెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ క్రమంలోనే రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడము ఆనవాయితీగా వస్తుంది. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదవరోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకుంటారు. అదే విజయదశమిగా పేర్కొన్నారు. దేవి పూజ ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. హిందూ పురాణాల ప్రకారము ఆశ్వయుజ మాసం శుక్లపక్షం దశమి రోజున శ్రీరాముడు లంకాధిపతి అయిన రావణుని పై విజయం సాధించాడని ప్రశస్తి. రాక్షసహారానికి ప్రతీక దసరా. విజయదశమి పర్వదినం గురించి తెలియజేసే ఎన్నో పురాణ గాథలు ఉన్నాయి. అందులో మహిషాసుర వద ప్రాధాన్యమైనది. పూర్వ ము మహిషాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. ఈ రాక్షసుడు బ్రహ్మదేవుడు గురించి సంవత్సరాల తరబడి కఠోరమైన తపస్సు చేశాడు. ఏ పురుషుడి చేతిలో తన ప్రాణం పోవద్దని వరం ఇవ్వాలని కోరుకుంటాడు. సదరు వరం గర్వంతో దేవతలను మనుషులను మహిషాసురుడు హింసించడం ప్రారంభించాడు. ఈ నేపథ్యంలో దేవతలంతా బ్రహ్మ విష్ణు మహేశ్వరులను మహిషాసురుడి చర నుంచి రక్షి ంచాలని వేడుకుంటారు. వరమిచ్చిన బ్రహ్మదేవుడే విరుగుడు కూడా చెప్తాడు. దుర్మార్గంగా వ్యవహరిస్తున్న మహిషాసురుడిని చంపే శక్తిని సృష్టిద్దామని నిర్ణయిస్తారు. దేవతలందరికీ శక్తిని ఒక దగ్గరకు చేర్చి స్త్రీ రూపంలో మహిషాసుర మర్దిని సృష్టిస్తారు. అమ్మవారు తొమ్మిది రోజులు మహిషాసురుడితో యుద్ధం చేసి తరుణ్ణి కాపాడుతుంది. నాటినుండి మహిషాసురుడిని సంహరించిన రోజును దసరా పర్వదినంగా జరుపుకుంటారు. అందుకే చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా విజయదశమి ప్రఖ్యాతిగాంచింది. అంతేకాకుండా విజయదశమి రోజు లంకాధిపతి అయిన రావణుడిని శ్రీరాముడు జయించాడనే మరో కథ కూడా ఉంది. వీరిద్దరికీ యుద్ధం జరిగినప్పుడు విభీషణుడి ఆదేశం మేరకు శ్రీరాముడు రావణుడి నాభిలో బాణం వేయగా స్పృహ తప్పి పడిపోయాడు. ఈ క్రమంలో అతని నాభి నుంచి అమృతం వెలుబడుతుంది. ఆ తర్వాత శరత్ పూర్ణమి రోజున లంకాపతి రావణుడు శ్రీరాముని పేరు తలుచుకుంటూ ప్రాణాలు వదులుతాడు. అందుకే రాముడు రావణుడిపై విజయం సాధించిన రోజును దసరాగా జరుపుకుంటారు. పురాణాల్లో మరెన్నో కథలు చోటు చేసుకున్నాయి. శమీ వృక్షం అంటే జమ్మి చెట్టు. పాండవులు శమీ వృక్షం రూపంలో అపరాజిత దేవి ఆశీస్సులు పొంది కౌరవులపై విజయం సాధించారు. శ్రీరాముడు విజయదశమి రోజున అపరాజిత దేవుని పూజించి రావణుని సంహరించి విజయం పొందాడు. శ్రీరాముడు శక్తిని మేల్కొల్పిన సమయము ఆశ్వయుజ శుక్ల పాడ్యమి. నాటినుండి పదో రోజు శ్రీరాముడు సంపూర్ణ విజయాన్ని పొంది పుష్పకమెక్కి అయోధ్యకు బయలుదేరాడు. నవరాత్రి ఉత్సవాలను జరిపి విజయదశమి రోజు అందరూ షమీ పూజ చేయడం ఆనవాయితీగా వస్తుంది. విజయదశమి రోజు సాయంత్రం నక్షత్ర దర్శన విజయ సమయాన శమీ వృక్షం వద్ద అపరాజితా దేవిని పూజించి శ్లోకం పట్టిస్తూ చెట్టు చుట్టూ ప్రదక్షి ణాలు చేస్తారు. శ్లోకం రాసిన చీటీలను చెట్టు కొమ్మలకు తగిలిస్తారు. ఈ విధంగా చేయడంతో అమ్మవారి కృప కలుగుతుందని శని దోష నివారణ జరుగుతుందని చెప్తుంటారు. షమీ పూజ అయిపోయిన తర్వాత ఇంటికి వచ్చే ముందు జమ్మి ఆకును తెచ్చుకుంటారు. చిన్నవాళ్లు పెద్దల చేతులలో జమ్మి ఆకును బంగారం అని చెప్పి పెట్టి వారి దీవెనలను అందుకుంటారు. బంగారం లక్ష్మీ ద్మదేవికి ప్రతీక. షమీ పూజ సందర్భంగా అపరాజితా దేవి అనుగ్రహము పొందుతారు. శమీ వృక్షం పాపాన్ని శమింపచేసేది. శత్రువులను నాశనం చేస్తుంది. అర్జునుని ధనువును కలిగి ఉండింది.. శ్రీరాముడికి ప్రియాన్ని కలిగించింది. యాత్రర్తులకు సౌఖ్యాన్నిస్తుంది. చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా కొనసాగేలా చేస్తుంది. అందుకే షమి పూజలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారు. ఇక దసరా పండుగ రోజు కొత్త దుస్తులను ధరించి పిండి వంటలను చేసుకుంటారు.

గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఏ గ్రామం చూసిన జనాలతో సందడి నెలకొంది. ప్రధాన పండుగ కావడంతో ప్రతి ఒక్కరూ తమ స్వగ్రామాలకు చేరుకుని సంతోషంగా పండుగను జరుపుకోనున్నారు. గత నాలుగైదు రోజులుగా దుకాణాలన్నీ జనంతో నిండిపోయాయి. ఒకవైపు నిత్యవసర వస్తువుల కొనుగోలు మరోవైపు నూతన వస్త్రాల కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లన్నీ జనంతో రద్దీగా మారాయి. జీఎస్టీ స్లాబులు కేంద్ర ప్రభుత్వం తగ్గించడం కొంతమేరకు ప్రజలపై భారం తగ్గింది.

దసరా సందర్భంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను కూడా నడుపుతున్నారు. ప్రయాణాలకు ఇబ్బంది కలగకుండా సౌకర్యంగా ఉండేలా బస్సులను ఏర్పాటు చేసి నడుపుతున్నారు. దీంతో దూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు సకాలంలో చేరుకున్నారు. దసరా సెలవుల్లో సంతోషంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గడిపారు. ఈనెల 4 న తిరిగి విద్యాసంస్థలు పున ప్రారంభం కానున్నాయి.

## మహాత్మాగాంధీ దంపతుల విగ్రహాలు... చిన్నకాపర్తి ఆదర్శం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో సతీ సమేతంగా మహాత్మా గాంధీ కస్తూరి బాయి విగ్రహాలు ఏర్పాటు చేయడంతో గ్రామానికి ప్రత్యేకతను అందిస్తున్నాయి. సాధారణంగా చాలా గ్రామాల్లో, పట్టణాల వీధుల్లో, కూడళ్లలో జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ) విగ్రహాన్ని మనం చూస్తుంటాం. కానీ గాంధీజీతో కలిసున్న ఆయన సతీమణి కస్తూరిబాయి గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం మనకు అరుదుగా కనిపిస్తుంటాయి. కానీ చిట్యాల మండలం చిన్నకాపర్తి



గ్రామంలో మహాత్మా గాంధీతో పాటు ఆయన సతీమణి కస్తూర్బా గాంధీ ఉన్న రెండు విగ్రహాలను గ్రామస్తులు ప్రతిష్టించి ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామంలోని ఆకర్షణీయమైన విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన కొన్నాళ్లకు సతీసమేతంగా గాంధీ విగ్రహాలను ప్రతిష్టించి నాటి స్వాతంత్ర్య సమరయోధులతో మహాఅన్న సంతార్పణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీకి సహకారమందించిన కస్తూరిబాయి గాంధీ విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసుకున్న చిన్నకాపర్తి గ్రామం పలు గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కాలక్రమేణా విగ్రహాలు అక్కడక్కడ దెబ్బతిడంతో నాటి సర్పంచి విగ్రహాలకు మరమ్మతులు చేయించి రంగులద్దారు. విగ్రహాల వద్ద దిమ్మెను నిర్మించి జాతీయ జెండాలోని మూడురంగులను వేయించారు. ప్రతి సంవత్సరం గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఈ విగ్రహాల వద్ద గ్రామస్తులు కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. విజయదశమి (దసరా) రోజున విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం జమ్మికి ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తోంది.

# ఉరుమడ్లలో దుర్గంబిక చండీ హోమం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. బుధవారం పదో రోజు శ్రీకనక దుర్గమ్మ తల్లి మహిషా సురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు, తన కుమారులు పల్లపు రాకేష్, పల్లపు సాయి, గ్రామస్థు లతో కలిసి అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన దుర్గాంబిక చండీ హోమంలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. హోమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు అందుకున్నారు. దుర్గాదేవి గ్రామస్తులపై చల్లని చూపు కురిపించి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసా దించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవానిమాలదారులు, యువజన సంఘం నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.





## సిపిఎం అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య



**చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం ఎల్లప్పుడూ కష్టపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. బుధవారం చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి సిపిఎం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ముప్పై సంవత్సరాలుగా పార్టీ బలపరిచిన వారే సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపిటిసి సభ్యులుగా ఎన్నుకోబడుతున్నారని గుర్తుచేశారు. ఈ సమావేశం లో జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహా, పరమేష్, బలరాం, బాతరాజు గోపాల్, వెంకటేష్, యాదయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# అక్టోబర్ 2.. గాంధీ జయంతే కాదు.. మరెన్నో విశేషాలు!

**చిట్యాల రూరల్, అక్టోబర్ 01, ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 2వ తేదీన జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మాగాంధీ) జయంతి అని దేశమంతా జరుపు కుంటారు. కానీ ఈ మహనీయుడి జన్మదినం రోజుననే మరెన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలుసా... మహాత్మా గాంధీ జయంతిని అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా జరుపుకొంటారు. దీనిని 2007లో ఐక్యరాజ్యసమితిచే గుర్తించ బడిన స్మారక దినం. జాతిపిత జయంతినాడే మచ్చలేని నాయకుడు, కేంద్ర తొలి రైల్వేమంత్రి, దేశ రెండో ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కూడా ఇదే రోజు జరుపుకుంటారు. ఇరువురి మహనీయులు జన్మించిన సంవత్సరాలు వేరైనా తేదీలు మాత్రం ఒకటే కావడం విశేషం. ఇక స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో విదేశీ వస్తు బహిష్కరణ కీలక పాత్ర పోషించింది. గాంధీజీ పిలుపు మేరకు భారతీయులు ఖాదీ దుస్తులు ధరించి స్వాతంత్ర్య సంగ్రామానికి మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో మహాత్ముడి జయంతిని జాతీయ ఖాదీ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఇదే రోజును మాదకద్రవ్య వినిమయ వ్యతిరేక దినంగానూ చేసుకుంటారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీ వరకు దానోత్సవ (జాయ్ ఆఫ్ గివింగ్) వారంగా జరుపుకుంటారు. పేదవారికి ఉన్నవారు తోచినంత దానం చేయడమే ఈ ఉత్సవాల సందేశం. దాతృత్వం, గొప్పదనాన్ని తెలియజేయాలనే సంకల్పంతో 2009లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈఏడాది దసరా పండుగతో కలిసిన గాంధీ జయంతి రావడం విశేషం. అహింస, ఆనందం అన్నీ ఒక్క రోజు చేర్చబడ్డాయి.

# పార్టీకి సేవ చేశాం ఎంపీపీగా అవకాశం ఇవ్వండి

మాజీ ఎంపీటీసీ మేదరవేన లక్ష్మీ & పర్వతాలు యాదవ్

మంథని ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు హయం నుండి నేటి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వరకు గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రజా జీవితంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేసిన మాకు స్థానిక సంస్థల ఎన్నికల్లో మంథని ఎంపీపీగా అవకాశం కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబులకు మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ లు మేదరవేన లక్ష్మీ & పర్వతాలు యాదవ్ బుధవారం విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంథని ఎంపీపీ స్థానం బీసీ మహిళకు, లక్కేపూర్ ఎంపిటిసి స్థానం బీసీ మహిళకు రిజర్వుడ్ కావడంతో మాకు ఎంపీటీసీగా ఎంపీపీగా అవకాశం వచ్చింది. కావున మా ప్రజా జీవితాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ నుండి తొలుత లక్కేపూర్ ఎంపీటీసీగా పోటీ చేయడానికి అవకాశం కల్పించి, మంథని ఎంపీపీగా కూడా మాకు అవకాశం కల్పించాలని కోరు తున్నాం. గతంలో మేము ప్రస్తుత రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 2000 సంవత్సరంలో ఎంపీటీసీగా, 2006 లో సర్పంచ్ గా, 2014 లో తిరిగి ఎంపిటిసిగా పోటీచేసి గెలిచి ప్రజలకు సేవలందించాం. 2014లో మంథని ఎంపీపీగా పనిచేసే అవకాశం అనివార్య కారణాల వల్ల తృతిలో తప్పిపోయింది. తిరిగి ఇప్పుడు ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది కావున మా అభ్యర్థనను పరిగణలకు తీసుకొని మంథని ఎంపీపీగా అవకాశం కల్పించాలని వారు తెలిపారు. గతంలో ఎంపీటీసీగా, సర్పంచ్ గా ప్రజలకు విద్య, వైద్యం, రోడ్లు, సురక్షితమైన మంచినీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణ, డ్రైనేజీ, రైతులకు సాగునీరు, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రతిక్షణం ప్రజల్లోనే ఉంటున్నాం. గతంలో చేసినటువంటి సేవలను గుర్తుంచుకొని వచ్చేస్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించాలని వారు వివరించారు. గతం నుండి నేటి వరకు తమ రాజకీయ జీవితంపై ఎలాంటి మచ్చలు లేవని, నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందించామని వారు తెలిపారు. రాజకీయ జీవితంలో ఎలాంటి ఉన్నత పదవులు చేపట్టలేదని, ఇప్పుడు అవకాశం వచ్చింది కావున మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంథని రాకేష్ పాల్గొన్నారు.

## పండగపూట మహిళ కార్మిక కుటుంబాల పస్తులు

సిఐటియు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయం ముందు నిరసన

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథనిలో ప్రభుత్వ హాస్పటల్ మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు రావడం లేదని సిఐటియా ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు అనంతరం మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు 6 నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని అన్నారు బతుకమ్మ పండగ పూట మహిళా కార్మికులు పస్తులతో బతుకమ్మలను ఆడుకున్నారని కనీసం బతుకమ్మ దసరా పండగలను దృష్టిలో ఉంచుకోనైనా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా కార్మిక కుటుంబాలను పస్తులుంచిన కాంట్రాక్టర్ పై మండిపడ్డారు అదేవిధంగా సబ్ కాంట్రాక్టర్ కార్మికులను బలవంతంగా విధుల నుండి తొలగిస్తున్నారని వేతనాలు అడిగిన కార్మికుల పట్ల బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా తొలగిస్తున్నారని కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా జీతంలో సగం కోత విధిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, కార్మికులు శ్రావణ్, భరత్, చంద్రయ్య, రామా దేవి, పూర్ణిమ, ఓదక్క, కార్మికులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎఫ్ హెచ్ ఆర్ సి స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ నల్మాస్ ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మెడికల్ ఏజెన్సీలు వివిధ రకాల కంపెనీల పేరుతో సరఫరా చేస్తున్న నాణ్యతలేని మందుల వల్ల సామాన్య ప్రజానికం ఇబ్బంది పడుతుందని అటువంటి మెడికల్ ఏజెన్సీల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎడి డ్రగ్స్ అధికారులు మామూళ్ల మత్తులో పడి ఎలాంటి తనిఖీలు నిర్వహించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలు పాటించని మెడికల్ ఏజెన్సీల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

## కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారిగా ఎంపిక

ఎంపిడిఓగా ఎంపికైన చిప్ప గణేష్‌కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవలే గ్రూప్ 1లో ఎంపిక అయిన చిప్ప గణేష్ జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన చిప్పగణేష్ 410వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓగా ఎంపికయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు. 2024లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు. నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో ఏసిటిఓగా ఎంపికైన అర్ల సాగర్‌ను కలెక్టర్ అభినందించారు.

## మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంథని సింగి ల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ దసరా శుభాకాంక్షలు తెలి పినారు. కమాన్ పూర్ లోని దుర్గాదేవి సన్నిధిలో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బుధవారం ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా దుర్గ దేవిని వేడుకున్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి గంట రాములు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు మండపాలలో దుర్గామాత లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములు స్వీకరించిన ఓదెల మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మండల కేంద్రంలోని దుర్గామాత కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గామాత లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు గంట రాములు యాదవ్ ను శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులకు అంత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటి విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు దక్షిణాయానంలో వచ్చే ఈ పండుగ వెనుక ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు అదేవిధంగా మండల ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కే సతీష్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ పెరక సంఘం అధ్యక్షుడు కానిగంటి శంకరయ్య అల్లం సతీష్ బోడ కుంటి రామచంద్రం బుద్దె పోశెట్టి కోటగిరి స్వామి బొంగోని మొండయ్య ఎంబాడి మల్లేష్ తోపాటు నాయకులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దసరా సందర్భంగా పెద్దపల్లిలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న జమ్మి కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ జమ్మి కార్యక్రమ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ సాయంత్రం జరిగే జమ్మి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గంగయ్య, తహశీల్దార్ రాజయ్య, ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ రావు, నరేష్, మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నప్రసాద కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ పాత మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో బెంగాల్ గోల్డ్ వర్కర్స్ వారు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, సనా ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులున్నారు.






# నవ చండీయాగం సమాప్తం

**-అన్న ప్రసాద వితరణ చేసిన గందేసిరి రమాదేవి-మధుసూదన్**

**- పాల్గొన్న భక్తజనులు, కాళేశ్వర గ్రామ ప్రజలు**

మహదేవపూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త





కాళేశ్వర నివాసోవ "కాళేశ్వర నిరీక్షణం" కాళేశ్వర శష్మరణం "సర్వ పాప వినాశనం" జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ శుభానంద పార్వతి, మహా సరస్వతి అమ్మవార్ల శరన్నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు నవదుర్గ మాతలకు నవ చండి హోమాలు అర్చకులు నిర్వహించారు. నవ చండి హోమాన్ని సంపూర్ణం చేస్తూ పూర్ణహుతి హోమాన్ని అర్చకులు వేద పండితులు ఘనంగా జరిపారు. పూర్ణవతి హోమంలో పాల్గొన్న భక్తులు, గ్రామస్తులు, చండిక పరమేశ్వరి దేవి యొక్క ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గందేసిరి రమదేవి-మధుసూదన్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎస్.మహేష్ దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మహిషా సురమర్దిని దేవి అలంకరణలో అమ్మవార్లు

**-కాళేశ్వరంలో విశేష పూజలందుకున్న అమ్మవారు**

మహదేవపూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ శుభానంద పార్వతి, సరస్వతి అమ్మవార్లు శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పదవరోజు శ్రీ మహిషా సురమర్దిని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫనీంద్ర శర్మ ఆధ్వర్యంలో అమ్మవార్లకు విశేష పూజలు పట్టు వస్త్రాలు, పూలతో అలంకరించి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

# పోలీసులపైనే రౌడీయిజం, గుండాయిజం చేస్తున్న పుట్ట మధు..!

**-సిబిఐ విచారణ ఎదుర్కొనే వారే కితాబ్ ఇవ్వడం విడ్డూరం..**

**-పుట్ట మధు రౌడీయిజం పోలీసులను బెదిరించే స్థాయికి చేరింది..**

**-కాటారం సమావేశంలో మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు**

కాటారం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



పోలీసులపైనే రౌడీయిజం, గుండాయిజం చేస్తున్న పుట్ట మధు సిబిఐ విచారణను ఎదుర్కోబోయే ఒక నిందితుడు అని మరి కొంతమంది నిందితులకు కితాబ్ ఇవ్వడం వత్తాసు పలకడం సమర్థించడం ఏమిటని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. పుట్ట మధు రౌడీయిజం, గుండాయిజం పోలీసులను సైతం బెదిరించే స్థాయికి చేరిందన్నారు. ఎస్సై, సీఐ, డీఎస్పీ, ఎస్పీ స్థాయి అధికారులను విమర్శించి భయపెట్టే ప్రయత్నం చేసిన పుట్ట మధు దీనిపై పోలీసు సంఘాలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. పోలీసు విధులలో భాగమే విచారణలు చేయడం, కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం వంటి సంఘటనలు జరుగుతాయన్నారు. కోర్టులో జడ్జి విచక్షణాధికారాలలో భాగంగా బెయిల్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కోర్టు అధికార పరిధిని సైతం ప్రశ్నించే స్థాయికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పుట్ట మధు చేరుకోవడం నిజంగా విడ్డూరం అన్నారు. ఇది కోర్టు అధికారుల పరిధి ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు. ఇలాంటి చిన్న చిన్న అంశాలు కూడా తెలియని వారు రాజ్యాంగం చేత పట్టుకొని రాజ్యాంగం గురించి, చట్టం గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదన్నారు. నీ అల్లుడు కూడా పోలీసు యూనిఫామ్ వేసుకున్న ఒక ఉన్నతాధికారియే అని మర్చిపోకండడని, అది గుర్తు పెట్టుకొని మెదలాల్సిందిగా హితవు పలుకుతున్నామన్నారు. నాటి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ కాలంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత ఎనముల రేవంత్ రెడ్డి చట్టాన్ని ఉల్లంఘించే పోలీసుల పేర్లు , రెడ్ బుక్కులో నమోదు చేస్తామని అంటే అప్పటి పోలీసులు సంఘాలు అత్యుత్సాహం ప్రదర్శించి కేసు నమోదు చేసిన విషయం మర్చిపోయారా అన్నారు. మరి నేడు పుట్ట మధు పోలీసులను కించపరిచే విధంగా రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడి నేరాలను ప్రేరేపించే విధంగా నేరస్తులకు మద్దతుగా నిలిచి శాంతియుతంగా ఉన్న ప్రాంతాన్ని అశాంతి రగిలించే విధంగా ప్రేరేపించిన కూడా నేటికీ పోలీసులు చర్యలు తీసుకోకపోవడం అందుకు పోలీసు సంఘాలు ఉద్యమించకపోవడం నిజంగా బాధాకరం అని అన్నారు. ఇప్పుడు పోలీసులు, పోలీసు సంఘాలతో పాటు రాజ్యాంగ పరిరక్షకులు ప్రజాస్వామ్యవాదులు పుట్ట మధుపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేయాలని కోరుతున్నామన్నారు. నాడు మంథని నియోజకవర్గంలో పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక హత్యలు దాడులు జరిగినాయన్నారు. హైకోర్టు న్యాయవాది గట్టు వామనరావు నాగమణి దంపతుల హత్య అత్యంత కిరాతకంగా నడిరోడ్డుపై క్రూరంగా మీ ప్రభుత్వ కాలహాయంలో జరిగిందని, ఆరోజు నువ్వు పోలీస్ వ్యవస్థను వాడుకున్నావు కనుకనే నేడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పైన విమర్శ చేస్తున్నావన్నారు. నువ్వు నీ కుటుంబ సభ్యుల ప్రోత్బలం తో హత్యలు జరిగినాయని, అందుకు వామన రావు మరణ వాంగ్మూలమే సాక్ష్యం అని, దీనిని గుర్తించే సుప్రీంకోర్టు సిబిఐ విచారణకు ఆదేశించిందన్నారు. ఆనాడు నీ అధికారం అండదండలతో పోలీసు వ్యవస్థను వాడుకొని చలామణి అవుతున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ఆనాడే సరైన విచారణ జరిగి ఉంటే నేడు నువ్వు ఇలా తిరిగే వాడివి కూడా కాద అని అన్నారు. విచిత్ర మేమంటే నాడు నిన్ను కాపాడింది పోలీసులే అని అన్నారు. నేడు నువ్వు బెదిరిస్తున్నది ఆ పోలీసులనే అని అన్నారు. రౌడీయిజం, గుండాయిజం చేస్తున్నది ఆ పోలీసుల పైనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎస్సై, సీఐ స్థాయి అధికారులను బుద్ధి ఉండాలి, జ్ఞానం ఉండాలే అని తిట్టడం కూడా రాష్ట్రంలోని ప్రతి పోలీసులకు కించపరచడమేనని అన్నారు. పోలీసు అధికారులను కించపరచడంతో పాటు విధులకు ఆటంకం కలిగించడం వంటి చట్ట ఉల్లంఘనల కిందకి వస్తుందన్నారు. కనుక రాష్ట్ర, జిల్లా స్థానిక పోలీసు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పద్ధతి ఇలానే కొనసాగిస్తే పుట్ట మధు చర్యల వల్ల రౌడీయిజం, గుండాయిజం పెట్రేగి ప్రశాంతంగా జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు అశాంతి వాతావరణంలో జరుగుతాయన్నారు. కనుక దీనిపై ఎన్నికల సంఘం కూడా స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వారిని కోరుతున్నట్లు తెలిపారు. సిఐ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే జోడు శ్రీనివాసును అరెస్టు చేశారని తెలుపుతున్నామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఏ సమయంలోనైనా కస్టడీకి తీసుకుని అధికారం పోలీసులకు ఉంటుందన్నారు. కాటారం సిఐపై అనవసర అసత్య అర్థరహిత నిరాధార ఆరోపణలు చేయడం ఇది పోలీస్ వ్యవస్థను బ్లాక్ మెయిల్ చేయడం కిందికే వస్తుందన్నారు. జక్కు శ్రావణ్, జవ్వాజి తిరుపతి, అశోక్, శ్రీను అను వ్యక్తులు మహిళలను కించపరచడం, వ్యక్తులను అవమానపరచడం, హత్యాయత్నం ప్రోటోకాల్ గలిగిన వ్యక్తుల పనులకు ఆటంకం కలిగించడం వంటి తదితర చట్ట ఉల్లంఘన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నేరాలకు పాల్పడినారని పోలీస్ విధులలో భాగంగానే అరెస్టులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బెయిల్ మంజూరు చేయడం కోర్టు వారి విచక్షణాధికారమన్నారు. నేరస్తులు బెయిలు పొందడం వారి హక్కు, కానీ బేయిలు వచ్చిందని నడిరోడ్లపై సంబరాలు చేసుకోవడం, టపాసులు కాల్చడం, స్వీట్లు పంచుకోవడం తదితర చర్యలు నేరాన్ని ప్రేరేపించే విధంగా ఉన్నాయన్నారు. ఇట్టి చర్యలు పూర్తి సాక్ష్యాలను ఆధారాలతో సహా పోలీసు వారు కోర్టుకు తెలిపి వారి బేలు రద్దు కోరవలసిందిగా కోరుతున్నామని, శ్రీధర్‌బాబు తమ్ముడు శ్రీనుబాబు సిఐ పైన ఒత్తిడి తెచ్చారని అనడం అవివేకమన్నారు.. దీనిని ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.. సిఐ డ్రెస్ కోడ్‌ను ప్రశ్నించి సఫాయి కర్మ చారి ఫ్యాక్టరీ వర్కర్ ఆటో డ్రైవర్ తో పోల్చడం ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని, శాంతి భద్రతలకు విగాథం కలిగించడమే, ఈ చర్య రాష్ట్రంలోని ప్రతి పోలీసులు కించపరచడం కిందికే వస్తుందన్నారు. రాజ్యాంగ ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు. పోలీసులకు మాస్ వార్నింగ్ ఇవ్వడం నీలోని గుండాయిజానికి పరాకాష్ట అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం 70% రిజర్వేషన్లు కల్పించిన దాంట్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుది కీలక పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఆంగోతు సుగుణ, జాడీ మహేశ్వరి-రమేష్,తెప్పెల దేవేందర్ రెడ్డి, కొట్టె శ్రీహరి, చీమల సందీప్, కడారి విక్రమ్, మాజీ ఎంపిపి బొడ్డు మల్లయ్య, కామిడి వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, చీమల రాజు, కుంభం స్వప్న రెడ్డి, సుందిళ్ల ప్రభుదాస్, ఉమాశంకర్, జాగరి రాజబాపు, మజీద్, దబ్బెట రాజేష్, గద్దె సమ్మిరెడ్డి,తో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిషాసురమర్ధిని అలంకరణలో అమ్మవారు

నర్సంపేట,అక్టోబర్ 1, ప్రభాతవార్త

పట్టణంలోని 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మోనికరాంబాబు, కొలువుల వెంకటేశ్వర్లుపద్మ, ఆరేపల్లి వైదూర్యంబాబు, బోళ్ల సుమలత అశోక్, చెన్నారావు నీరజ మహేందర్,తవటం వెన్నెలనిశాంత్ ,ఆరెపెల్లి అంజలిప్రుద్వి, కోళ్ల పద్మ సంపత్, గద్దె



శ్రీనివాస్, కోటేశ్వరి, హనుమకొండ సంజీవ మరియా, లక్క శ్రీకాంత్మోనిక, జేశెట్టి సౌందర్య నాగరాజు,మామిడాల అనూష,మిడిదొడ్డి రాధా బిక్షపతి గోడిశాల లత కాంతయ్య, రాళ్ల బండి రాజేందర్తివేణి, రాళ్లబండి సరోజ, కందిమల్ల ప్రవీణ,దేవండ్ల అంజమ్మ అశోక్, వంగాల కరుణ గోవర్ధన్ రెడ్డి, కోరే సునీతరమేష్, ఆవుల విజయ,లక్క శ్రీలత రాజు, రణం రజితశ్రీనివాస,గ్రీష్మమహేష్, ఆవుల రమాదేవి,ఎడ్ల సుమిత్ర సుదర్శన్, కందిమల్ల గౌతమివినయ్, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజితప్రభాకర్, అన్నబోయిన రాజు సంధ్య, కప్ప సుమల తనమ్మయ్య, దేగల ప్రియాంక,దుసారి కర్ణాకర్, విక్కీ,వినయ్, కట్ల కిషోర్, ఇప్ప గణేష్, అభిరామ్, కటకం లక్ష్మీ మనారాయణ, ఉమేష్, దేవండ్ల మధు,పిట్ల రమణమ్మ, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త




మండలంలోని ధర్మతండా గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ భూక్య వీరాసింగ్, నాయకుడు భూక్య రాజులు కాంగ్రెస్ పార్టీ నుండి బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారిద్దరికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలంతా ఎల్లప్పుడు బిఆర్ఎస్ వైపే ఉంటారన్నారు. కార్యకర్తలు నాయకులంతా ఐక్యంగా ఉండి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపిపి జక్కు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, ఆంగోతు వీరాసింగ్, పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, ధర్మతండా అధ్యక్షుడు భద్రునాయక్, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన లింగగిరి విద్యార్థిని

చెన్నారావుపేట,అక్టోబర్ 1, ప్రభాతవార్త



హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ విద్యార్థిని మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన కడగండ్ల సురిచిత రావు గోల్డ్‌మెడల్ సాధించినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానిక చెందిన విద్యార్థిని ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్య అభ్యసిస్తుంది. కాగా యూనివర్సిటీ మాగ్నా జులిస్ లా ఎగ్జిబిషన్ 2025 పోటీ పరీక్షలు నిర్వహించారు. ఇందులో విద్యార్థిని సైబర్ క్రైమ్ వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిందన్నారు. ఈ మేరకు హైకోర్టు జడ్జి వెంకట్ రామ్‌రెడ్డి గోల్డ్‌మెడల్‌తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకుందన్నారు. కాగా గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఇలా రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినిని కుటుంబ సభ్యులు బందువులు అభినందించారు.

## అక్కల్‌చెడలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో బుధవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక యువకులు ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద రోజుకో రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి గణేష్‌శాస్త్రీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. అలాగే గ్రామానికి చెందిన తూటి సాంబరాజు, నూకల సదయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముందుగా భక్తులు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటి అధ్యక్షుడు సంకెండ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు ఎస్‌కె ఖయూజ్, కార్యదర్శి పెద్దమ్మల సతీష్, కోశాధికారి బోనగిరి ప్రకాష్, బోనగిరి రాకేష్, బోనగిరి ప్రశాంత్, దారబోయిన ప్రశాంత్, ముత్యం ప్రశాంత్, పెద్దమ్మల విజేందర్, అన్నెబోయిన శ్రీను, సంకెల్ల శ్రీను, కొత్త శ్రీకాంత్, ముత్యం రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## బుధరావుపేటలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఖానాపురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బుధరావుపేట గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గర ప్రతిష్టింపబడిన అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం గ్రామ ప్రజలందరు అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో పాడిపశువులతో ఆనందంగా ఉండాలని అమ్మవారి దగ్గర దుర్గ భవాని యూత్ సభ్యులందరు కలిసి హోమ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని యూత్ సభ్యులు ప్రశాంత్, నాగన్న, సాయిరాం, హేమంత్, అనీల్, వంశీ, శ్రీకాంత్, రంజిత్, వంశీ, ముకేష్ జగదీష్, కార్తీక్, రామకృష్ణ, సుమంత్, మణికంఠ, లోకేష్, భాను, గణేష్, అనిల్, నాని,బుధరావుపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



క్రీడలతోనే శారీరకంగా మానసికంగా ఉల్లాసం కలుగుతుందని మహేశ్వరం గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం వార్డ్ కార్యాలయంలో కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొని గెలుపొందిన విజేతలకు గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిన్నింటి దేవేందర్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ మిడిమాలపు మధు నగదు బహుమానం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీఒక్కరు క్రీడల్లో పాల్గొనాలన్నారు. తద్వారా శారీరకంగా దృఢంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు భూస రాజు,యూత్ సభ్యులు దార సతీష్,మేడి రంజిత్,కావాటి రాకేష్,కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## కురుమ కులస్తులు ఐక్యతను చాటుకోవాలి

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని కురుమ కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని బీరప్ప కురుమ కులసంఘం అధ్యక్షుడు బుడిగొండ బిక్షపతి పిలుపునిచ్చారు. బీరప్ప కురుమ కుల సంఘం తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అమర వీరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఒగ్గు కళాకారుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గ్రీన్ రీసార్ట్ లో బీరప్ప కురుమ కుల సంఘం వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ డివిజన్ లో అత్యధిక శాతం వున్న కురుమలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గా వాడుకుంటాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటైనా కురుమ లంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని మన హక్కులు సాధించుకోవాలని అన్నారు.ఈసభలో కెంచ కుమారస్వామి, కాట్ల భద్రయ్య, కోరె సుదాకర్, కంకల పృథ్వి, కంచు ప్రభాకర్ , చీర అశోక్, బాల్ రాజ్, కోరె కుమారస్వామి, చీర అశోక్, దయ్యాల బాల రాజ్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ పామాయిల్ గెలల ధర రూ.19,400లు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

సెప్టెంబర్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర స్వల్పంగా పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు ఆగస్టు నెలకు గాను టన్నుపామాయిల్ ధర రూ.19,400లు నిర్ణయిస్తూ బుధవారం ధరను ప్రకటించారు. గతనెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.19,107లు ఉండగా ప్రస్తుతం రూ.293లు పెరిగి రూ.19,400లుగా నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ కాళికాదేవి అవతారంలో అమ్మవారు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు బుధవారం 10వ రోజు శ్రీ కాళికా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారికి ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా కుంకుమ పూజలు చేశారు. చివరి రోజు పెద్దఎత్తున బతుకమ్మలను ఆలయానికి తీసుకువచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ మార్కును చూపాలి

సయ్యద్ సలీమ్ పిలుపు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:



స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిపిఐ మార్కును చూపించాలని అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ పార్టీ ఆఫీస్‌లో మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సలీం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో సిపిఐ పార్టీ తన మార్కును చూపించాలని, ఇప్పటినుండే కార్యకర్తలు నాయకులు సమాయత్తమై పనిచేసి వీలైనన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికలకు కూడా ఎంతో సమయం లేదని పట్టణంలో ఉన్న సిపిఐ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుండే కష్టపడి పనిచేసి ఎన్నికలలో వీలైనన్ని స్థానాలలో సిపిఐ పార్టీ నీ గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు.మనం ప్రజల కోసం చేసిన ఉద్యమాలు, పోరాటాలే మనకు విజయం చేకూర్చి పెడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వారావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ అశ్వారావుపేట మండల,పట్టణ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ఏరియాలో లంబాడాలకు ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తారు..?

**ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్.. గిరిజన ఉప ప్రణాళిక నిధులు వలస గిరిజనేతరులకు దారా దత్తం చేస్తున్న ప్రభుత్వం..**



**వెంకటాపురం,ప్రభాతవార్త** లంబాడీలు ఎస్టీలు కాదని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఆదివాసీలు రోడ్డు ఎక్కి పోరాటాలు చేస్తూ ఉంటే.. వలస వచ్చిన లంబాడిలకు షెడ్యూల్ ఏరియా లో ఇందిరమ్మ ఇల్లు ఎలా కేటాయిస్తారని ఆదివాసీ నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ మండల పరిషత్ అధికారిని ప్రశ్నించారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ యందు ఆదివాసీ నవనిర్మాణ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం కంతి శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కుంజ మహేష్ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో రాజ్యాంగ వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు, లంబాడిలకు పెద్ద మొత్తంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరికాదని అన్నారు. అర్హత ఉన్న ఆదివాసీలకు ఇల్లు ఎందుకు కేటాయించ లేదన్నారు. వెంకటాపురం మండలం లో ఉన్న లంబాడిలకు ఇల్లు కేటాయించి ఇక్కడున్న ఆదివాసీల మనోభావాలు, ప్రయోజనాలు దెబ్బ తినేలా.. హక్కులకు భంగం వాటిల్లెలా మండల పరిషత్ అధికారి వ్యవహరిస్తున్నారని ఆరో పించారు. లంబాడిలు భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 సవరణ జరుగకుండా కేవలం జీ ఓ తో ఎస్టీ హోదా పొంది అప్పనంగా ఆదివాసీల హక్కులు అనుభవిస్తూ ఉన్నారని తెలిపారు. దీనితో ఆదివాసీలు మరింత అన్యాయానికి గురి అవుతున్నట్లు పేర్కొన్నారు. బీసీ మర్రిగూడెం లో కొందరు లంబాడిలు ఇల్లు, భూములు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మైదాన ప్రాంతానికి చెందిన లంబాడిలు ఏజెన్సీ లో గిరిజనేతరులతో సమానం అని వారికీ ఇంటి పన్నులు పంచాయతీ అధికారులు ఇవ్వడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏజెన్సీ లో లంబాడిలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తే సహించేది లేదన్నారు. మండల పరిషత్ అధికారి లంబాడి మహిళ పేరుతొ ఇచ్చిన ప్రొసీడింగ్స్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. గిరిజన ఉప ప్రణాళిక నిధులతో ఏజెన్సీ లో వలస గిరిజ నేతరులకు వలస లంబాడిలకు ఇల్లు ఎలా కేటా యిస్తారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం స్థానిక ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని కొందరు రాజకీయ నాయ కులు ప్రజలను మభ్యపెట్టడం పైన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. బర్లగూడెం గ్రామ పంచాయతీ కి మొదటి విడతలో మూడు ఇల్లు మాత్రమే కేటా యించారని తెలియజేసారు. గిరిజన పంచాయతీ అనే అధికార పార్టీ గిరిజనేతర నాయకులకు చిన్న చూపు అన్నారు. పెసా చట్టం ప్రకారం షెడ్యూల్ ఏరియాలో ఓటు కోసం ఆదివాసీ లను ప్రలోభ పెట్టడం, బలవంతం పెట్టడం చేస్తే అట్రాసిటీ కేసులు పెట్టె పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల పేరుతొ ఆదివాసీ గూడెల్లో ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే వారికీ సరైన బుద్ది చెప్తామని అన్నారు.

# పకడ్బందీగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చర్యలు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లాలో రెండు విడతలగా ఎన్నికలు. కోర్టు ఆదేశాల మేరకు మంగపేట మండలంలో ఎన్నికలు నిలిపివేత. స్థానిక సంస్థల ఎన్నికలపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వ హించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.బుధవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పీటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ములుగు జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో మొత్తం 9 మండలాల్లో 146 గ్రామ పంచాయతీలు,1290 వార్డులు, 87 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 59నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రా పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 1306 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 217 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 11 ఎఫ్.ఎస్.టి,06 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 10 జెడ్పిటిసి స్థానాలకు 03 ఎస్టీ, 04 ఎస్సీ, 01 బీసీ, 01అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 69 ఎంపీటీసీ స్థానాల్లో 22 ఎస్టీ, 06 ఎస్సీ, 22 బీసి, 19 అన్ రిజర్వ్ క్యాటగిరి కేటాయించామని, 09 ఎంపీపీ స్థానాల్లో 04 ఎస్టీ , 01ఎస్సీ , 03 బీసి, 01 అన్ రిజర్వ్ క్యాటగిరిలో కేటా యించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 110838 మహిళలు 118299 ఇతరులు 22 మంది కలిపి మొత్తం 229159, మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరి శీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటా యించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో 24 గంటలు పని చేసే విధంగా కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల నిర్వహణపై ఎవరైనా ఫిర్యాదు చేయాలన్న పక్షంలో టోల్ ఫ్రీ నెంబర్ కు 18004257109 ఫోన్ చేయాలని సూచించారు. ఓటర్లను భయాందోళనలకు గురి చేస్తే చర్యలు తప్పవని, పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫీక్, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని వినతి.

**కురుమెళ్ల శ్యామ్.**

**మంగపేట అక్టోబర్1, ప్రభాత వార్త.** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి సీతక్కకు 2152 అతిథి అధ్యాపకుల సంఘం ములుగు జిల్లా నాయకుడు కురిమిళ్ల శ్యామ్ వినతి పత్రాన్ని అందించారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలానికి వచ్చిన సీతక్కను కలుసుకుని కాంట్రాక్ట్ అధ్యాపకుల బదిలీలు, ఇటీవల జరిగిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకం వల్ల డిస్టర్బ్ అయిన అతిథి అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలని కోరడంతో పాటు పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు విన్న సీతక్క సానుకూలంగా స్పందించారు. అతిథి అధ్యాపకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడంతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీవ్రతను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని సీతక్క హామీ ఇచ్చారు.



# ములుగు వార్త

## నేడు రావణాసురవధ ఏర్పాట్లు పూర్తి

**వేడుకలకు జిల్లా ఎస్పీ శబరీష్‌కు ఆహ్వానం**



**ములుగు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** విజయదశమి పండుగను పురస్కరించుకొని నిర్వహించుకునే రావణాసురవధ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 2న ములుగులోని సాధన ఉన్నత పాఠశాల సమీపంలోని గ్రౌండ్ లో రావణవధ నిర్వహించనున్నట్లు దర్శాజాగరణ రావణ వధ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ తెలిపారు. బుధవారం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన కమిటీ సభ్యులు వేల సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. 25సంవత్స రాలుగా రావణాసురవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అద్భుతమైన ఫైర్ వర్క్స్ తోపాటు మల్లె పందిరి, నాగుపాము బుసకొట్టుట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా నిర్వహించుకునే రావణ వధకు జిల్లా ఎస్పీ డాక్టర్ పి.శబరీష్ ను ఆహ్వానించామని వెల్లడించారు. ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నామని, జానపద, కూచిపూడి నృత్యాలు, మిమిక్రీ నిర్వహించనున్నామని, అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవానికి వేల సంఖ్యలో ప్రజలు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అనుముల సురేష్, రాసమల్ల శివాజీ, గందే రాజు, చెలుమల్ల రాజేందర్, కొడిపాక మహేందర్, దిడ్డి రాజ్ కుమార్, లావుడియా రమేష్ , పాత్య కుమార్ , పాడియా చంటి తదితరులు పాల్గొన్నారు.

## కర్రీ నర్సయ్య ఆత్మకు శాంతి కలగాలి.

**మండల అంబేద్కర్ యువజన సంఘం.**



**మంగపేట అక్టోబర్1, ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని రాజుపేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కర్రీ నాగేంద్రబాబు తండ్రి నర్సయ్య దశ దిన కర్మలకు హాజరై ఆయన ఆత్మకు శాంతించాలలి మంచికి మారుపేరు సహనశీలి మానవత్వం పెద్దరికం ముక్తిభావించిన వ్యక్తిగా చిరునవ్వుల పలకరింపులతో అందరి హృదయాలతో స్థానం పొంది ప్రజలకు ఆదర్శంగా నిలిసినారు మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకురాలని అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కర్రీ శ్యాంబాబు, గాదె శ్రీనివాస్ చారి, కర్రీ శ్రీనివాస్,బియ్యం శ్రీను,మంచాల నాగేంద్ర బాబు, నిమ్మగడ్డ ప్రవీణ్, ఈసంపెల్లి సురేందర్,ఉగ్గుమల్ల గణేష్, మైప శంకర్, జగ్గం సోమయ్య, ప్రవీణ్, స్నేహ, కేశవరావు, పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా వైన్స్,చికెన్,మటన్ షాపులు మూసి వేయాలి:

**పసర ఎస్ ఐ కచ్చు, కమలాకర్**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర అక్టోబర్ గురువారం రెండవ తేదీ, గాంధీ జయంతి సందర్భంగా పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ లు, బెల్ట్ షాప్ లు, చికెన్ మటన్ షాపులు, మూసివేయాలని పసర ఎస్ఐ అచ్చు, కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ప్రతి గ్రామం లో స్పెషల్ గా రైడ్స్ జరుగుతాయాని, ఎవరైనా రైడ్ లో పట్టుపడితే వారి మీద కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని వారికీ హెచ్చరికలు జారీ చేశారు. అందరు ప్రశాంతంగా గాంధీ జయంతి, దసరా పండుగ జరుపుకోవాలని, గోవిందరావు పేట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. అక్టోబర్ 9 న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - 1 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఫేజ్ - 2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 27 న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు నిర్వహించబడుతుందని అన్నారు. ములుగు జిల్లా నందు గ్రామ పంచాయతీ ఫేజ్-2 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని, నవంబర్ 4న మొదటి పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఫేజ్-3 ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని వివరించారు. నవంబర్ 8న రెండవ విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మొదటి, రెండవ విడతలలోనూ ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, అనంతరం పోలింగ్ రోజునే మధ్యాహ్నం 2.00 గంటల నుండి కౌంటింగ్ జరిపి ఫలితాలు వెల్లడించడం జరుగుతుందని వివరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఎస్పి రవీందర్, డీపీఓ దేవ్ రాజ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో కలెక్టర్ భేటీ



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

సమస్త ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ములుగు జిల్లా వారికి తెలియజేయునది ఏమనగా, తెలంగాణ గ్రామ పంచాయతి, మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజిక వర్గం, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజిక వర్గం సాధారణ ఎన్నికలు 2025 నిర్వహించుటకు తెలంగాణ ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకటించినది. ఈ విషయమై, తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం, 2018 లోని 216 విభాగం నిబందలననుసరించి, ఏ వ్యక్తి కూడా ప్రింటర్, దాని ప్రచురణకర్త పేర్లు, చిరునామా లేకుండా ఎన్నికల కరపత్రం లేదా పోస్టర్‌ను ముద్రించకూడదని లేదా ప్రచురించకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్ తో కలిసి జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సమస్త ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు ఈ క్రింది ఆదేశాలు జారీ చేయనైనదనీ తెలిపారు. ఏదైనా ఎన్నికల కరపత్రాలు లేదా పోస్టర్‌ల, ఇతర మెటీరియల్ ను ముద్రించినపుడు, ప్రచురించినపుడు, తప్పనిసరిగా ప్రింటర్ (ప్రింటింగ్ ప్రెస్) ప్రచురణకర్త పేర్లు, చిరునామాలను, సెల్ నెంబరు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించవలెనన్నారు. ఆ ముద్రించబడిన ప్రతులను(మూడు అదనపు ప్రతులతో పాటు) ప్రింట్ చేసిన మూడు రోజులలోపు ప్రచురణకర్త నుండి పొందిన డిక్లరేషన్‌తో సహా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయము, ములుగు కు తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం, 2018 లోని 216 విభాగం నిబందలననుసరించి పంపించవలెనన్నారు. ప్రింటర్ ఏదైనా ఎన్నికల కరపత్రాలు లేదా పోస్టర్లు మొదలైన వాటి ముద్రణను చేపట్టే ముందు, అనుబంధం (ఎ) లో సూచించిన ప్రొఫార్మాలో, తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం, 2018 లోని 216 విభాగం నిబందలను ననుసరించి ప్రచురణకర్త నుండి ఒక డిక్లరేషన్‌ను పొందాలి. ఈ డిక్లరేషన్‌పై ప్రచురణకర్త సంతకం చేయాలి, ప్రచురణకర్త వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తులచే ధృవీ కరించబడాలి. ఈ డిక్లరేషన్ ను తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారికి లేదా ములుగు జిల్లా కలెక్టరుకి, పంపించునపుడు ప్రింటర్ (ప్రింటింగ్ ప్రెస్ యజమాని) ధ్రువీ కరించవలెను. పైన నిర్దేశించినట్లుగా, ప్రింటర్ ముద్రించిన మూడు (3) రోజులలోపు ప్రచురణకర్త యొక్క ప్రకటనతో పాటుగా ముద్రించిన మెటీరియల్ యొక్క నాలుగు (4) కాపీలను అందించాలి. అలాగే, ప్రింటెడ్ మెటీరియల్, డిక్లరేషన్‌తో పాటు, అనుబంధం(బి) లో సూచించిన ప్రొఫార్మాలో, ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్ అందించాలి. అట్టి ప్రతి ముద్రించిన మూడు (3) రోజులలోపు, ముద్రించిన ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటికి సంబంధించి, సమాచారాన్ని ప్రింటర్ ఒకే సారి కాకుండా విడిగా అందించాలి. పై నిబంధనల దృష్ట్యా, జిల్లాలోని సమస్త ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పై ఆదేశములను తప్పకుండా పాటించవలసినదిగా సూచించనైనది. ఏదైనా ఉల్లంఘన జరిగినచో సంబంధిత చట్టాల ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ లైసెన్స్ ను రద్దు చేయడంతో సహా ప్రింటింగ్ ప్రెస్ యజమానిపై కఠినమైన చర్య తీసుకోబడునని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు.

# మంత్రి సీతక్కకు చీర బహుకరణ

## ములుగు జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** బుధవారం నాడు మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయం నందు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్ దసరా పండుగ పురస్కరించుకొని చీర బహుకరణ చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మాకు తోబుట్టుతో సమానురాలు అయిన మంత్రి సీతక్కకు ప్రతి ఏటా దసరా పండుగకు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ, గత 21 సంవత్సరాలుగా చీర ప్రధానం చేయడం ఆనవాయితీగా జరుగుతుందని సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా అశోక్, సుధాకర్ లకి మంత్రి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో జిల్లా ముందడుగులో ఉందని, మునుముందు ఎన్నో రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికలలో, కార్య కర్తలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని అన్ని రంగాల్లో గెలిపించాలని కోరినారు. దసరా పండగ కు అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకోవాలని,సీతక్క ములుగు జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏటూర్‌నాగారం వార్త

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు రావు

### ఎన్నికలు ఏవైనా బి ఆర్ఎస్ కే ప్రజలు బ్రహ్మరథం

### ప్రజలు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారు

### బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 1:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్కు డిపాజిట్లు కూడా రావని, ఎన్నికలు ఏవైనా బి ఆర్ ఎస్ కే ప్రజలు పట్టం కడతారని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ ్మనరసింహారావు (లక్ష ్మణ్ బాబు) అన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎన్నికల సన్నాహాక సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష ్మణ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో గద్దె నెక్కిందని తీవ్రంగా విమర్శించారు . రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రకటించిన అమలు కాని హామీలను ప్రజలకు వివరిస్తూ, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అసమర్ధ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు తీవ్రఅన్యాయం జరిగిందని, కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుకు చెందారని, ఆరుగ్యారెంటీల మోసాన్ని 420 హామీలను ప్రజలకు వివరించాలని, స్థానిక సంస్థల ఎన్నికలె బి ఆర్ ఎస్ కు పునాదులని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తీళిళీ పార్టీ సత్తా చాటాలి అని మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని అన్నారు ఐకమత్యమే మహా బలం కలిసికట్టుగా పనిచేస్తే విజయం తథ్యం అని అన్నారు అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారనీ అన్నారు అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారూ. ఈ కార్యక్రమంలో మలుగు జిల్లా, మండల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గాదేవి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** రాంపూర్ శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది వ రోజు బుదవారం శ్రీ మహిషాసుర మర్ధిని అలంకరణలోఅలంకరించి పూజలు చేశారు. రాంపూర్ (11) వార్డులో ప్రధాన అర్చకులు డింగిరి సునీల్, అజిత్ లచే అమ్మవారికి మహిషాసుర మర్ధిని అష్టోత్తర శతనామావళితోప్రత్యేక పూజ అభిషేకాలు, మహా నారాయణ ఉపనిషత్ హవనము, దేవి నవ రాత్రులు హోమ కార్యక్రమంలో భాగంగా నవగ్రహ హోమాలు, నక్షత్ర హోమాలు, అమ్మవారిఅష్టోత్తర శతనామావళి హోమం, మరియు కనక ధారాస్తావ పారాయణంతో, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సామ ఆయిల్ రెడ్డి రవణమ్మ దంపతులు, కదారి మల్లారెడ్డి దంపతులు, బైరి మహేందర్ రెడ్డిదంపతులు, నరేందర్ రెడ్డి, సూర్య, బద్దం జనార్దన్ రెడ్డి, జక్కు రణదీప్ గౌడ్, నడికుదురి వీరా బాబు, వణుకూరి సురేష్, ఏనుగు విజేందర్ రెడ్డి, సాయి, రాజేష్, సందీప్, అధిక సంఖ్యలో భక్తుల తదితరులు పాల్గొన్నారు.




## అభ్యర్థుల సెలక్షన్ ఓ పరీక్షే

### సందిగ్ధంలో అధిష్టానాలు ! విజయం అభ్యర్థి వ్యక్తిత్వం పైనే

( పరకాల ప్రభాత వార్త

అయోమయ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా ఉన్నా ప్రస్తుత స్థానిక ఎన్నికలలో అభ్యర్థి వ్యక్తిత్వం పైనే విజయ అవకాశాలు కనిపిస్తున్నాయి. పరకాల ప్రాంతంలో మూడు ప్రధాన పార్టీలకు చెందిన ఓటర్లు, ఇతరులు ఉన్నారు. సరైన అభ్యర్థిని ఆయా పార్టీలు ఎంపిక చేసినట్లయితే పోటీ ప్రధానంగా ఉండే అవకాశాలు నెలకొంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. లేని పక్షంలో విజయావకాశాలు ఏకపక్షంగా ఉండే ఆస్కారం ఉంటుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలు అనుసరించే ప్రచారస్త్రాలు సదరు ఓటర్ల పై ప్రభావం చూపకపోవచ్చని చెబుతున్నారు. ప్రజా ఆదరణ ఉన్న వ్యక్తులు అభ్యర్థి ఎంపిక చేసినప్పుడే ఆయా పార్టీలకు న్యాయం మేలు జరిగే అవకాశాలు గోచరిస్తున్నాయని అంటున్నారు. ఇదిలా ఉంటే ఆయా పార్టీలో ఉన్న గ్రూపు రాజకీయాల వల్ల జయా పజయాలపై ప్రభావం చూపే అవకాశం లేక పోలేదని విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన పార్టీలు సైతం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని థర్డ్ ఎంపైర్ ల ద్వారా సమాచారం సేకరిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఒక ప్రధాన పార్టీ ఆయా ప్రాంతాల్లో గ్రూపుల రాజకీయాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ క్రమంలో స్థానిక పోరులో ఆధిపత్యం కోసం ప్రధాన పార్టీలు ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు విశదమవుతున్నది. గెలుపు గుర్రాలను బరిలో దింపి పరిగెత్తించాలనే యోచనలో సమఉజ్జీలైనా అభ్యర్థులను ఎంపిక చేయాలనే ఉద్దేశంతో ప్రధాన పార్టీల అధిష్టానాలు పాచికలు కదుపుతున్నట్లు తెలుస్తున్నది. ఓటరు మహాశయా జర జాగ్రత్త...!

## నేడు విజయదశమిడివిజన్ వ్యాప్తంగా శమీ పూజకు ఏర్పాట్లు

( పరకాల ప్రభాత వార్త )

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండగను ఘనంగా నిర్వహించుకుంటారు. అందుకే ఈ పండగను విజయ దశమి అంటాం. నూతన దుస్తులు ధరించి వివిధ రకాల పూజలతో పాటు జమ్మి ఆకులతో ప్రతీ ఒక్కరు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోవడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం ఈ పండగ ప్రత్యేకతలు. మరోవైపు శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ పండగలో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు అమ్మవారి నవరాత్రులు నిర్వహించి దశమి రోజున దసరా జరుపుకుంటారు. ఈసారి పరకాల డివిజన్ వ్యాప్తంగా ప్రజలు దసరా పండగను అత్యంత వైభవంగా నిర్వహించుకునేందకు సిద్ధమయ్యారు. ప్రత్యేకతలు...దసరా రోజున పాలపిట్ట దర్శనం, జమ్మి చెట్టు పూజ, బంధు మిత్రుల ఆశీర్వాదాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. ఈ రోజున పాలపిట్ట కనిపిస్తే శుభంగా భావిస్తారు. శమి వృక్షానికి పూజలు నిర్వహించి ఆ ఆకులతో శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త పనులను, కార్యక్రమాలను కూడా ఈ రోజున ప్రారంభిస్తే విజయవంతమవుతాయని నమ్ముతారు. డివిజన్ వ్యాప్తంగా వేడుకలు...దసరా రోజున రావణ ప్రతిమ దహనం కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తారు. డివిజన్లోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జరుపుతారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు కూడా చేశారు. రావణ దహనంతో పాటు జమ్మి వృక్షాల పూజను ఘనంగా నిర్వహిస్తున్నారుముగియనున్న శరన్నవరాత్రి వేడుకలు....దేవీ శరన్నవరాత్రి వేడుకలు గురువారంతో ముగియనున్నాయి. 9 రోజులపాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ చివరి రోజు మహిషాసురమర్ధిని రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నది. ఉత్స వాల సందర్భంగా అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పల్లె, పట్టణాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. నగరాలు, పట్టణాల నుంచి ఆడపడుచులు, బంధువులు తరలిరావడంతో గ్రామాలు కళకళలాడుతూ పండుగ వాతావరణం కనిపిస్తున్నది.మార్కెట్లకు పండుగ శోభ...దసరా పండుగను పురస్కరించుకొని మార్కెట్కు పండుగ కళ వచ్చింది. పరకాల పట్టణంలోని దుకాణాల్లో సామాగ్రి కొనుగోళ్లు చేయడంలో జనం బిజీబిజీగా గడిపారు. షాపింగ్ మాల్స్ కిక్కిరిసిపోగా.. పూలకు గిరాకీ పెరిగింది. కిరాణం, బట్టల, బంగారం, టైలరింగ్, పూజా సామగ్రి దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. బంతిపూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కిలో ధర రూ.150 వరకు పలుకుతున్నాయి. వాహనాలు, బస్సుల రాకపోకలు పెరగడంతో రోడ్లపై రద్దీ పెరిగింది. మామిడి తోరణాలు, బంతిపూలు, గుమ్మడి కాయలకు డిమాండ్ నెలకొన్నది. నిన్న, మొన్నటి వరకు అంతంత మాత్రంగానే ఉన్న మార్కెట్లు నేడు కళకళలాడుతున్నాయి.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు

పరకాల అక్టోబర్ 1( ప్రభాత వార్త)

నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్స వంలో ముఖ్య వక్త ఓదెల చంద్రమోళి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 ప్రారంభమైందని అన్నారు. 2025 విజయదశమి నాటికి 100 సంవత్స రాలు పూర్తి చేసుకుంది అన్నారు. శతజయంతి ఉత్స వాల్లో భాగంగా రాబోయే రోజులలో జనజాగరణ, హిందూ సమ్మేళనాలు, యువకుల సమ్మేళనాలు, ప్రతిష్ట వ్యక్తుల సమ్మేళనాలు, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్స రముల కాలంలో అనేక విజయాలను సాధించిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ నిలబడింది అన్నారు. ఆర్ఎస్ఎస్ లో తయారైనటువంటి స్వయంసేవకులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారన్నారు.క్రమశిక్షణ, త్యాగము సమర్పణ, పట్టుదల కలిగిన కార్యకర్తలను నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష ్యం అని అన్నారు.సమాజంలోని వ్యక్తులను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడమే సంఘం పని అన్నారు. పంచ పరివర్తన లో భాగంగా సమాజంలో కుల మత భేదం లేకుండా ఉండడం, పౌర విధులు నిర్వర్తించడం,గో ఆధారిత వ్యవసాయం చేయడం, పర్యావరణాన్ని పరిరక్షి ంచడం, కుటుంబ విలువలను కాపాడుకోవడం, పాటించడం విషయాలను తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హిందూ బంధువులు, స్వయంసేనకలు పాల్గొని విజయ వంతం చేశారు, జాల. ఇంద్రసేనారెడ్డి, ఆస్పారపు సుధర్, మధుకర్, రంజిత్, కిషన్ రావ్, శ్రీనివాస్, రాజీ కుమార్ పాల్గొన్నారు.

## నేడు మాంసం విక్రయాలు బంద్

పరకాల అక్టోబర్ 1 (ప్రభాత వార్త )

పరకాల మున్సిపాల్టీ పరిధిలో అక్టోబర్ 2 న గాంధీ జయంతి పురస్కరించుకుని చికెన్ మటన్, చేపల ఏ రకమైన మాసం వినియోగం నిషేధం అయినందున మాంసం వ్యాపారులు దుకాణాలు బంద్ చేయాలని మున్సిపల్ కమీషనర్ సుష్మ బుధవారం ఒక తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా దుకాణాలు తెరిచినా, మాంసం, చేపలు, ఇతర ఎలాంటి మాంసం క్రయవిక్రయాలు నిర్వహిస్తే మున్సిపల్ చట్టం 2019 ప్రకారం తగు చర్యలు తీసుకో బడతాయని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.కబేళాలు, మాంసపు అమ్మకపు దుకాణాలు మూసివేయాలని, హోటళ్ళు, రెస్టారెంట్లలలో సైతం మాంసపు పదార్థాలు విక్రయించకూడదని పేర్కొన్నారు. అందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే, వారి వ్యాపార ట్రేడ్ లైసెన్స్ రద్దు, భారీ జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు

పరకాల అక్టోబర్ 1 (ప్రభాత వార్త)

పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా 10 వ రోజు మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ



కార్యక్రమంలో పరకాల ప్రముఖ వైద్యులు డా. సిరంగి సంతోష్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు,శ్రీకాంత్,నిఖిల్,సాయి,రాకేష్, అవినాష్,బండి రమేష్,రాజేంద్రప్రసాద్,సత్యం,వర ప్రసా ద్,భరత్,చరణ ్,శివ,రజనీకాంత్,అశోక్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి పూజలు నిర్వహించిన జంగా.రాఘువ రెడ్డి

అక్టోబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:పరిశ్రమల భవన్ లోని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ ప్రధాన కార్యాయలంలో దసరా నవరాత్రుల సందర్భంగా బుధవారం తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్స వాలు తెలంగాణ ప్రజలకు అ. అ మ్మా ఆశీస ్సుల తెగణఆయిఫెడ్ రైతులు సుభిక్షంగా ఉండాలని,ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని జంగా రాఘువ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతు బిడ్డనైనా తనకురైతులకు సేవ చేసే అవకాశం సమర్పించడం తమకు అదృష్టంగా భావిస్తున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘువ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర రైతులు సుఖ సంతోషాలు,సంపద పెరగాలని దుర్గ మ్మను కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి దయ వల్లే వర్షాలతో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు జలకళతో ఉన్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఆయిల్ ఫెడ్ రైతులకు కల్పించిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కాం ్యక్రమంలో ఎండి. శంకర య్య,ఒఎస్డి, జనరల్ మెనేజర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్స్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఫైనాన్స్ మేనేజర్,హెచ్ ఆర్ మెనేజర్ స్వప్న, మార్కెటింగ్ మెనేజర్ తిరుమలేశ్వర్ రెడ్డి,ఒపిడి మెనేజర్



ప్రవీణ్ రెడ్డి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్పది

నాగారం అక్టోబర్ 1 ప్రభాతవార్త.

అన్ని దానంలోకెల్లా అన్నదానం గొప్పది అని ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు పత్తేపురం రవి అన్నారు బుధవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని సూచించారు భక్తి భావాన్ని పెంపొందించుకున్నప్పుడే మానసికంగా ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ వనం ప్రవీణ్ వంగల కుమార్ కుంభం అరవిందు శ్రీకాంత్ ప్రవీణు నరేష్ సాయి శ్రవణ్ వంశీ విజయ్ గోపగాని సాయి గౌతమ్ ఎరసాని ప్రణయ్ చిత్తలూరి తరుణ్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ విజయవంతం చేసిన గౌడ సంఘం నాయకులకు కృతజ్ఞతలు

అక్టోబర్ 1, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గౌడ కుల పెద్దలకు, గౌడ సంఘాల అధ్యక్షులకు, బీసీ నాయకులకు, గౌడ బంధువులందరికీ కమిటీ పక్షాన పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ తెలియజేసింది. హన్మకొండ హంటర్ రోడ్డు లోని గౌడ హాస్టల్ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్టాపన కోసం వచ్చిన గౌడ బాంధవులకు కృతజ్ఞతలు తెలిపేందుకు సమావేశం బుధవారం కమిటీ సమావేశం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ చరిత్ర బావి తరాలకు తెలియ చేసేందుకు గౌడ హాస్టల్ వద్ద విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విగ్రహం ఏర్పాటు కోసం చేసిన భూమి పూజ కు వచ్చిన గౌడ బాంధవుల స్ఫూర్తి, అదే విదంగా సహాయ, సహకారాలు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం పూర్తయ్యే వరకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ తెలియజేసింది.

# పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా, సత్య శారద**

వరంగల్ బ్యూరో ,1 అక్టోబర్ ప్రభాత వార్త




జెడ్పిటిసి, ఎంపిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ ను పారదర్శకంగా, నిష్పాక్షి కంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కద్బందిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఎన్నికల నిర్వహణ కొరకు నియమించిన జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (శీశీగి) లతో కలెక్టర్ సమావేశమైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు అంకుంఠిత దీక్షతో, చట్టబద్ధంగా, చురుకైన ధోరణితో సిబ్బంది పనిచేయాల్సి న అవసరముందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నియమావళిని, నిబంధనలను ఆకలింపు చేసుకొని సంబంధిత విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. జోనల్ అధికారులు వారి పరిధిలో పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను వెంటనే సందర్శించి ఫర్నిచర్ టాయిలెట్, లైటింగ్, వెబ్ కాస్టింగ్ తదితర కనీస సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, అదేవిధంగా రూట్ మ్యాపింగ్ చేసుకోవాలని, జోనల్ అధికారులు రిటర్నింగ్ అధికారుల సమన్వయంతో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదించాలన్నారు. పోలింగ్ సిబ్బందిని సురక్షి తంగా పోలింగ్ తేదీకి ఒకరోజు ముందు సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఉండేటట్లు చూస్తూ పోలింగ్ పూర్తయిన తదుపరి మెన్ అండ్ మెటీరియల్ రిసెప్షన్ సెంటర్లో సురక్షి తంగా చేర్చే బాధ్యత జోనల్ అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని వర్ధన్నపేట మండలంలోని శివరాంపూర్ వద్ద, పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ వద్ద, జాన్ పీరీలు తదితర ఐదు సరిహద్దు ప్రాంతాల్లో స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్లను ఏర్పాటు చేసినట్లు, అదేవిధంగా ప్రతి మండలానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై ఈ బృందాలు నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు భయభ్రాంతులు లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించడం ప్రధాన బాధ్యత అని కలెక్టర్ గుర్తుచేశారు. ఎన్నికల విధుల్లో సడలింపు ఏమాత్రం సహించబోమని, నియమావళిని అమలులో నిరక్ష ్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయం చేసుకొని జిల్లాలో ఎన్నికలు స్వచ్ఛంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. సత్య శారద స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, డిఆర్‌డిఓ పుష్పాలత, డిప్యూటీ సీఈఓ వాసుమతి, జోనల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్, వివిస్టీ తదితర బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఆశ చూపి కుచ్చు టోపీ

**అనుమతి లేని నకిలీ చీటీల పేరుతో మోసాలు**

**నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు**

వరంగల్ క్రైం అక్టోబర్ 1 ప్రభాతవార్త



అనుమతి లేని నకిలీ చీటీలతో అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న నలుగురితో కూడిన ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో సూర్యాపేట జిల్లాకు చెందిన తెప్పాలి సైదులు (55), పొడిల సురేష్ కుమార్ (35), పొడిల శ్రీధర్ (30), నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన మనుబోతుల రామకృష్ణ (36), ఉన్నారు. వీరు నలుగురు ప్రస్తుతం జనగాం జిల్లా పాలకుర్తిలో నివాసం ఉంటున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ప్రధాన నిందితుడు తెప్పాలి సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా పేరుతో ఒక సంస్థను 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసాడు. 2024లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చీటీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ చిట్టీలో చేరే వారు ముందుగా ఆరు వేల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. సభ్యులు చెల్లించిన డబ్బులో నాలుగు వేలు తన వద్దనే డిపాజిత్ చేసుకొని మిగితా రెండు రెండు వేల రూపాయలకు సభ్యులకు ఈ సంస్థపై నమ్మకం నమ్మకం కలిగేందుకు సభ్యులకు రెండు వేల రూపాయల విలువ వస్తువులను అందజేస్తాడు వాస్తవంగా ఈ వస్తువుల విలువ కేవలం మూడు వందలు మాత్రమే వుంటాయి. ప్రతి సభ్యుడికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 20 నెలల పాటు డబ్బు ను తిరిగి అందజేసేవాడు. ఈ సంస్థ సుమారు 28, 493 సభ్యత్వాలను నమోదు చేసుకోవడంతో పాటు వీరి నుండి 4వేల రూపాయల చొప్పున మొత్తం 11 కోట్ల39 లక్షల రూపాయలు ప్రజల డబ్బును తన వద్దనే భద్రపరుచుకొని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఈ సంస్థపై పోలీసులకు పలు పిర్యాదులు రావడంతో ప్రణాళిక ప్రకారంగా ముఠా సభ్యులను అదుపులోకి తీసుకుని విచారించగా ముఠా పాల్పడే మోసం పోలీసులకు వెల్లడించారు. ఈ ముఠా వసూల్ చేసిన డబ్బును వివిధ 17 బ్యాంకుల్లో జమ చేసినట్లుగా గుర్తించిన పోలీస్ అధికారులు, 5కోట్ల 48 లక్షల, 64 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి లావా దేవీలు జరగకుండా బ్యాంక్ ఖాతాలను నిలిపివేశారు. ఇటువంటి మోసాగాళ్ల మాటలు నమ్మకుండా డబ్బులు పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించాలి తక్కువ సమయం లో ఎక్కువ లాభం వస్తున్నదని చెబితే ఎవరు నమ్మవద్దని సీపీ ప్రజలకు సూచించారు. ఈ ముఠాను పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్న పేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్ స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వంశీ కృష్ణ, దిలీప్,తో టాస్క్ ఫోర్స్ పాలకుర్తి పోలీస్ సిబ్బందిని పోలీస్ అధికారులు, సీపీ అభినందించారు.

# గీసుకొండ ఇన్స్పెక్టర్ గా డి. విశ్వేశ్వర్ ఉద్యోగ బాధ్యతల స్వీకరణ

ప్రభాతవార్త గీసుకొండ



గీసుకొండ స్థానిక పోలీస్ ఇన్స్పెక్టర్ గా డి. విశ్వేశ్వర్, మంగళవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఇన్స్పెక్టర్ ఏ మహేందర్ ను ఆదివారం రోజు పోలీస్ కంట్రోల్ రూమ్ కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు రావడం, మరియు అక్కడి నుండే విశ్వేశ్వర్ ను గీసుకొండ ఇన్స్పెక్టర్ గా పంపడం జరిగింది. ఇరువురు మహేందర్ మంగళవారం రోజు మధ్యాహ్నం రిలీవ్ కావడం అదే రోజు రాత్రి విశ్వేశ్వర్ జాయిన్ కావడం ఏకకాలంలో జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ కు ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐలు, ఏఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది అందరూ పుష్ప గుచ్చాన్ని అందించి స్వాగతం పలికారు.




# దసరా వేడుకలు, ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకుందాం

**ఎన్. వెంకటేష్ "ఏ సి పి " మామ్నూర్.**

ప్రభాతవార్త గీసుకొండ.



జరగబోయే దసరా వేడుకలతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలు ,సజావుగా జరుపుకోవాలని మామునూర్ ఖిఎసిపి ఖి తెలిపారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం మండలములో ఈ సమావేశంలో 21 గ్రామాల మరియు 15, 16 డివిజన్లోని పెద్దలతో పాటు, వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏసీబీ గారు మాట్లాడుతూ పండుగ వేళ కాని, ఎలక్షన్లు జరుగుతున్నప్పుడు కానీ గ్రామాలలో గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డ వారిపై పోలీసుల నిఘ ఎల్లవేళలా ఉంటుందని, పండుగ వేళ, గ్రామాలలో డీ జే లు పెట్టి శబ్ద కాలుష్యానికి పాల్పడిన మేము వారిని సహించేది లేదు అన్నారు. మేము మా పోలీస్ సిబ్బంది అహర్నిశలు ప్రజల శ్రేయస్సు కొరకే పాటు పడుతామన్నారు. అన్ని వేళల ప్రజలకు రక్షణను ఏర్పాటు చేయడమే మా ఖివిధి ఖి అన్నారు. కావున అందరూ కలిసికట్టుగా ఎలక్షన్లను ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా నిర్వహించుకోవాలి అన్నారు. దానికి మా వంతు కృషి మేము చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, అనిల్ కుమార్, కుమార్, రోహిత్, విజయ రాజు పాల్గొన్నారు.

# సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల జట్టుఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 1 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ కబడ్డీ జట్టుఎంపిక అక్టోబర్ 4నుండి అక్టోబర్ 7వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెల్గావిలోని రాణి చెన్నమ్మ విశ్వ విద్యాలయంలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (పురుషుల) టోర్నమెంట్" కోసం కాకతీయ విశ్వవిద్యాలయ కబడ్డీ జట్టును ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య తెలిపారు. ఈ జట్టుకు కోచ్‌గా డాక్టర్ ఎస్.కుమారస్వామి, విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేనేజర్‌గా పీ.కిషన్, హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ వ్యవహరిస్తారు. వీరిఎంపికను వైస్ చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అభినందించారు.

# విద్యాకళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా డా.నల్లాని శ్రీనివాస్

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 1 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ విద్యా కళాశాల నూతన ఇంచార్జ్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ నల్లాని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన, ప్రస్తుత ఇంచార్జ్ ప్రిన్సిపల్, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం నుంచి బాధ్యతల స్వీకరించారు. ఈసందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్‌కు అభినందనలు తెలియజేశారు.

జనగామ వార్త

# మారనున్న ఘన్‌పూర్ మున్సిపల్ రూపురేఖలు

- మున్సిపల్ అభివృద్ధికి 50కోట్లు మంజూరు
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రానున్న రోజుల్లో ఘనపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయ భవనం, టౌన్‌హాల్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్, సెంట్రల్ లైట్, సిసి రోడ్లు, డ్రైన్లు, వైకుంఠధామం, జంక్షన్ అభివృద్ధి పనులు, రోడ్డు



వెడల్పు వంటి పనులకు 50కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ క్రమంలో అభివృద్ధి పనులకి సంబంధించిన అంచనాలను తొందరగా తయారు చేయాలని రెవిన్యూ, మున్సిపల్, ఇంజనీరింగ్, పబ్లిక్‌హెల్త్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ పునరనిర్మాణం, తాగునీరు, సెంట్రల్ లైటింగ్ పనులను అంచనా వేసి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు గల నివేదికను త్వరగా సమర్పించాలని ఘనపూర్ తహసీల్దార్‌ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## గట్లయితే పండుగ ఎలా..!

- మందు, మటన్ ప్రియులకు షాక్
- గాంధీ జయంతి సందర్భంగా బంద్
- ముందస్తు మందుకోసం ఎగబడ్డ జనం

రఘునాథపల్లి, అక్టోబరు 1 ప్రభాతవార్త :



దసరా పండుగ సందర్భంగా అందరు ఆప్యాయంగా బంధుమిత్రుల సమేతంగా పండగరోజు తలుపులు తట్టుతున్న వేలా ఊరంతా పులకరించాల్సిందే గానీ చుట్టాలకు చట్టాలు అడ్డువస్తున్నాయి. చుక్క, ముక్క లేక పండుగవేల పులకరించలేకపోతుంది. పండుగఅని ప్రజలు నిరాశతో పరేషాన్ అవుతున్నారు. అనాధిగా ఈ పండుగను ఎంతోఉత్సాహంగా ఆనందంగా జరుపుకోవాలని సంవత్సరం పొడవున ఊరిస్తూ, ఉత్సాహంగా ఉన్నవారికి నిరుత్సాహన్ని గురిచేస్తుంది. ఇలా దసరా పండుగ ఎన్నడులేని విధంగా గాంధీ జయంతి అక్టోబర్ 2 రావడం, అదే రోజు దసరా పండుగ కావడం ఇలా జరగడం మొదటి సారిరావడం జనాలకు ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.

## ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

- సంతోషకర వాతావరణంలో ఉత్సవం జరుపుకోవాలి
- డీజెలకు అనుమతి లేదు
- ఎస్ఐ బి.శ్రావణ్‌కుమార్

లింగాలఘణపురం, అక్టోబరు 1 ప్రభాతవార్త :




దసరా పర్వదినం సందర్భంగా లింగాలఘణపురం మండల పోలీస్‌శాఖ తరఫున మండల ప్రజలకు, పోలీసులు సిబ్బందికి ఎస్ఐ శ్రావణ్ కుమార్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయదశమి ప్రజల జీవితాల్లో తేజస్సు, విజయాన్ని తేవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. పండుగ సందర్భంగా ఉత్సవాలు నిర్వహించు కునేవారు సంతోషకరమైన వాతావరణంలో, ఆరోగ్యకరంగా అందరూ కలిసిమెలిసి సోదరాభావంతో ఉత్సవం నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మండల పోలీసులు శాఖ ప్రజలు నిర్వహించుకునే ఉత్సవానికి పటిష్ట భద్రత కల్పిస్తుందని తెలిపారు. జంతువులను హింసించే విధంగా పోటీలు పెట్టవద్దు అని, జూదం పోటీలు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సెలవులు ఉన్నందున సైబర్ మోసగాళ్లు రెచ్చిపోయే అవకాశం ఉన్నదని ఎవరికైనా ఉచితాలు, బహుమతులు, లోన్స్, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లు ఉన్నాయంటే నమ్మి ఆన్లైన్‌లో డబ్బులు చెల్లించవద్దని, బ్యాంక్ నుండి మాట్లాడుతున్నాం ఏటీఎం, క్రెడిట్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయాలి అంటే ఓటీపీ లు చెప్పవద్దు దీని వెనక సైబర్ మోసగాళ్ళు ఉన్నారని గుర్తించాలని అన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీల చేరిన బీజేపీ నాయకులు

బచ్చన్నపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త :

జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో కట్కూర్ గ్రామశాఖ బిజెపి మాజీ, ప్రస్తుత బూతు అధ్యక్షులు కదునూరి పాండు, బుల్లి ఐలయ్య బుధవారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వీరి ఇరువురికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముశిని శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ముశినిరాజు, కోనేటి స్వామి, గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కేంగార్ల రవి, పూర్మ రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ భూమికబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ భూమి కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని తమ్మడపల్లి గ్రామస్తులు ఆరోపించారు. బుధవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు వారు మాట్లాడుతూ తమ్మడపల్లి గ్రామపంచాయతీ సంబంధించిన భూమిని సమీప గృహస్తుడు కబ్జాచేసి గడి మైసమ్మ గుడికి ఆనుకొని గోడ నిర్మించి గేటు పెట్టడం జరిగిందని ఆరోపించారు. గడి మైసమ్మ దేవత దేవాలయానికి ముందు నుండి వాళ్ళ ఇంటికి చెప్పులతో వెళ్లడంవల్ల గ్రామస్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ భూమిని కబ్జా చేసిన వారిపై అధికారులు చర్య తీసుకోవాలని ఈసందర్భంగా ఎంపీడీవోకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్ రెడ్డి, మట్టి రాజు, మట్టి బాలరాజు, దొమ్మట మల్లేశం, మేకల రమేష్, గోల్కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహిషాసురమర్ధినిగా దర్శనం ఇస్తున్న ఉప్పలమ్మ అమ్మవారు

జనగామ టౌన్, అక్టోబరు 1 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని అమ్మబావి ప్రాంతంలో గల ఉప్పలమ్మ సహిత శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం దేవీ శరన్నవరాత్రులలో భాగంగా పదవ రోజున శ్రీ మహిషాసుర మర్దినిగా ఉప్పలమ్మ అమ్మవారు దర్శనం ఇచ్చారు. అదేవిధంగా ఉత్సవమూర్తి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని అలంకరణలో



భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాదునూరి పాండు, ఐలయ్య బీజేపీ పార్టీవారు కాదు

బచ్చన్నపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త :



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో కట్కూర్ గ్రామానికి చెందిన కాదునూరి పాండు, ఐలయ్య చేరినట్లుగా వచ్చిన వార్తను ఖండిస్తున్నామని జనగామ జిల్లా ఓబీసీ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ ఏనుగుల ఎర్ర రామన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్కూర్ గ్రామానికి చెందిన పాండు, ఐలయ్య బిజెపి పార్టీకి చెందినవారు కాదని, వారు గతంలో ఎమ్మెల్యే ఎన్నికలలోనే వేరేపార్టీలో చేరి అందులో మనుగడలేక ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరి స్థానిక ఎన్నికలు వస్తున్న సందర్భంగా బిజెపిపార్టీ పైన బురదజల్లే రాజకీయం చేస్తున్నారని, వారి ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. అసలైన బిజెపి కార్యకర్త పార్టీ మారరని, దేశంకోసం సేవ చేయడానికి ముందుంటారని, రానున్న ఎన్నికలలో బిజెపిపార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కమలంపువ్వు జెండాను ఎగరేస్తామని ఆయన ధీమావ్యక్తం చేశారు.

## దుర్గామాతకు ప్రతాప్‌రెడ్డి ప్రత్యేకపూజలు

బచ్చన్నపేట, అక్టోబరు 1 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం చిన్నరామచర్ల నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాతకు బుధవారం డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య శ్రీ, కాంగ్రెస్ పార్టీ మహిళ మండల అధ్యక్షురాలు భాగ్య, సినియార్ నాయకుడు జంగిటి విద్యానాథ్, నాయకులు పిన్నింటి నారాయణరెడ్డి, పిన్నింటి బాబు రెడ్డి, గుర్రపు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన పాలక పార్టీలు

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో హామీలను విస్మరించిన పాలక పార్టీల అభ్యర్థులను ఓడించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం ఎంసిపిఐ(యు) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈక్రమంలో స్థానిక సంస్థల




ఎన్నికలు నోటిఫికేషన్ రావడం ఆహ్వానించదగిందని గ్రామాల్లో ప్రజలు ఓటర్లు డబ్బు మద్యం లకు లొంగకుండా చిత్తశుద్ధి కలిగి అవగాహన కలిగిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయ్నత్త కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఎన్నికల ఆయుధంగా ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమావేశాలు గురించి పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసి ఆమోదం కోసం పై కమిటీ పంపాలని కోరారు. గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగేల్లి కొమురయ్య ఎల్లబోయిన రాజు గాజుల వెంకటయ్య, మహమ్మద్ అల్లి సాబ్, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి, కర్నే సాంబయ్య, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సన్మానం

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా 14 మంది వయోవృద్ధులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి 71వ వసంతాలు పూర్తయిన సందర్భంగా వారికి శాలువ పూలమాలతో, కేక్ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం 14 మందికి పూలమాలతో, శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నల్లమనోహర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా భాద్యులు తెరాల యుగేందర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, కార్యదర్శి కోడం ఈశ్వరమూర్తి, ఆర్థిక కార్యదర్శి మేరుగు లక్ష్మణ్ బాబు,కూచన శ్రీనివాస రావు,వడ్లకొండ సాంబయ్య గౌడ్, కుసుమ భద్రయ్య,రామగోని సుధాకర్ గౌడ్, కొదాటి వీరాస్వామి, డా. ఉదయసింగ్, పుల్లూరు స్వామీ గౌడ్, పల్లె శ్రీనివాస రెడ్డి, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, బొట్ల కేదారి, భూపాల్ రెడ్డి,ఒంటెరు మల్లయ్య,చిలుముల సత్యనారాయణ,అంబటి సత్య నారాయణ రాజు, మాచర్ల ఐలు మల్లు గౌడ్, కదారి సత్యనారాయణ, నేరెళ్ల సరోజన, సమ్మారావు, శ్యాంసుందర్, కొలిశెట్టి పూర్ణ చందర్ రావు, మామిడాలా మురళి, నాడెం సాంబయ్య, వరంగంటి కుమారస్వామీ, కందుకూరు జనార్ధన్ గౌడ్,గోలీ నర్సింహా రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## మానుకోట ప్రజల జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు చిట్టికి ఘన నివాళి

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పీదళిత ప్రజా సంఘాల జేఏసీ పట్టణంలోని రామ్ నగర్ బస్తీలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి దళిత ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబుకి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయనను ఉద్దేశించి ప్రజా సంఘాల ప్రతినిధులు దళిత రత్న కల్లెపెల్లిప్రణయ్ దీప్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి డాక్టర్ వెంకటేశ్వర్లు, సోమిడిఅంజన్ రావు, కనుక రాజేంద్ర ప్రసాద్, . కోటా డేవిడ్ తడుగులవిజయ్,వాగ్యకారుడుజయరాజన్న, అందే రవి, డిపిటిపిఎస్ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ మానుకోట జర్నలిస్టు యోధుడు చిట్టిబాబు స్నేహశీలి ఆత్మీయ బంధువు పుట్టి పెరిగింది నర్సంపేట టౌన్ జీవితం మొదలైన మూలానికి మరణించే సమయానికి ఎక్కడ పోలిక లేదు అంతా వారి స్వయంకృషి అన్నారు. దళిత మాదిగ కులము నిరుపేద జీవితం ప్రారంభించి, నిబద్ధత, నిజాయితీ వలనే మానుకోట జిల్లా ప్రజలకు ఆంధ్రప్రభ జిల్లా స్టాపర్గా 25 సంవత్సరాలుగా తన జనరల్ లిస్టుగా ప్రజా సమస్యలను వెలుగు వెలుగులోకి తెచ్చిన మంచి జర్నలిస్టు యోధుడు గొర్రె చిట్టిబాబు ఘనవినివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అశోక్, సింగారపుబాబు, అనిల్, ఆనందు, వీరేశం శివ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో బుధ వారం మొక్కలు నాటే కార్యక్రమం చేప ట్టారు. అంతర్జా తీయ వయోవృద్ధుల 35వ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వయోవృద్ధుల కమిటి ఆధ్వర్యంలో సమీపంలోని వైకుంతదామం ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లే ఆదారమన్నారు. మొక్కలు నాటి కాపాడుకుంటేనే సార్ధకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య(కవి), వరంంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, చెందుల కృష్ణమూర్తి, అడుప కట్టయ్య, కోరె కట్టయ్య తదితరులు ఉన్నారు.

## దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పెండెం రామానంద్

నర్సంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన జనతా యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరిన సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ దుర్గామాత అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోక వేద ప్రకాష్, లైన్ నితీష్, చెన్నాబోయిన సాయి శ్రావణ్ దాస్, సామల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర వర్ధిని దేవి అలంకరణలో అమ్మవారు

దుగ్గొండి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావి బీరప్పఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుదవారం నాటికి దుర్గాదేవి పదవ రోజుకు చేరుకుంది. దుర్గాదేవి మహిషాసురమర్ధిని అవతారంలో దర్శనమిచ్చారు. స్థానిక ఎంపిడివో డా.లెక్కల అరుందతి, పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్లు పాల్గొని పూజలు చేశారు. పిల్లా పాపలు చల్లంగా ఉండాలని మండల ప్రజలు సు:ఖసంతోషాలతో ఉండాలని దేవున్ని వేడుకున్నారు. పూజారి శివ శర్మ, బీరన్నకమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన పొన్నం రాములు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.10400లతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్, గ్రామపార్టీ అధ్యక్షుడు మంద సోమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చీకటి చిన్నరాజు, ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, ప్రధాన కార్యదర్శులు తాడెం ప్రభాకర్, సప్పిడి సాగర్, కార్యదర్శి పైండ్ల వెంకన్న, కోశాధికారి భూపాల ప్రసాద్, బూడిద వెంకన్న, బూడిద కుమారస్వామి, చిన్న వెంకన్న, యూత్ అధ్యక్ష కార్యదర్శులు పసునూరి ప్రణయ్, మాదారపు సంతోష్ ఉన్నారు.

## దసరా ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

దుగ్గొండి, అక్టోబర్ 1, ప్రభాతవార్త



దసరా ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ నేడు జరుపుకునే దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జమ్మిచెట్టు దగ్గర పూజలు నిర్వహించే ముందు చాలా దూరంగా ఉండాలన్నారు. రావణ వదను కాల్చినప్పుడు ప్రజలు చాలా దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు.

# కిక్కు రాదు.... నోట్లోకి పోదు

**దసరా కు దిగుమతి అయిన కల్తీ మద్యం**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు**

**చిట్యాల ,అక్టోబర్ 1 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో నీ మండలాలకు మద్యం వ్యాపారస్తులు కల్తీ మద్యాన్ని దిగుమతి చేసి, విక్రయిస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. కిక్కు రాదు... నోట్లోకి పోదు అనే తీరులో ఓసి బాటిల్ నుండి మొదలుకొని అత్యధిక ధరలు పలికే మద్యాన్నీ సైతం కల్తీ చేసి విక్రయిస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మొగుళ్ళపల్లి, చిట్యాల, రేగొండ, శాయంపేట, భూపాలపల్లి ,గణపురం టేకుమట్ల, కొత్తపల్లి గోరి మండలాలలో మద్యం షాపులు ఉన్నాయి. దసరా పండగను ఆసరా చేసుకున్న మద్యం వ్యాపారస్తులు, మద్యాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కల్తీ మద్యాన్ని నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్లకు మత్తులో కూరుకుపోయి, చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండలాల ప్రజలు మండిపడుతున్నారు. ప్రజారోగ్యంపై పట్టింపు లేని ప్రభుత్వం కల్తీ మద్యాన్ని ప్రోత్సహిస్తుందని విమర్శలు ఉన్నాయి. కల్తీ మద్యం సేవించిన మద్యం ప్రియులు అనారోగ్యం బారిన పడి, చావు బతుకులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇతర మండలాలకు దిగుమతి అయ్యే మద్యం బాటిల్లు, కల్తీవా, అసలు వా అనే కోణంలో చర్చ జరుగుతున్నాయి. బ్రాండ్ షాపుల్లోనే మద్యాన్ని కల్తీ చేస్తున్నారనే విమర్శలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. గురువారం గాంధీ జయంతి, దసరా ఉత్సవాల సందర్భంగా మద్యం షాపులను బందు నిర్వహించాల్సి ఉంటుంది. ముందు సేల్, వెనక స్వెటర్లు తెరిచి ఉంటాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి, అక్రమం మద్యం వ్యాపారాన్నీ అరికట్టి, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయా మండలాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## కన్నుల పండుగగా మహా చండీ యాగం

**భూపాలపల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**



భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నేటికి పదవ రోజుకి చేరుకున్నాయి. ఈ రోజు ఆలయంలో మహా చండీ యాగం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి కుటుంబ సమ్మేతంగా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చౌరస్తాలో డీసీపీ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**జనగామ టౌన్, అక్టోబరు 1 ప్రభాతవార్త :**



దసరాపండగ సందర్భంగా ఎటువంటి రోడ్డుప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్తగా వరంగల్ సిపి ఆదేశాల మేరకు బుధవారం జనగామ డిసిపి బి.రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని జనగామ చౌరస్తా నందు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ప్రజలు దసరా పండుగను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, మద్యంసేవించి వాహనాలు



నడుపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాల బారిన పడుతారని, అదేవిధంగా మద్యంసేవించిన వారే కాకుండా ఎదురుగా వాహనదారులు కూడా ప్రమాదాల బారినపడడంతో కుటుంబాలు వీధినపడుతాయన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినచర్యలు ఉంటాయని ఈసందర్భంగా డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనగామ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సైలు చెన్నకేశవ, రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగరేయాలి

**బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**

**ఆశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్ 1**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశానుసారం ఈరోజు మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ అధ్యక్షతన అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు లో మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుండి బి ఆర్ ఎస్ పార్టీ తరుపున జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపిటీసీ,సర్పంచ్ ఎన్నికలలో పోటీలో ఉండే ఆశావాహుల అభ్యర్థుల పేర్లను సేకరించి జిల్లా అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లి వారి అగేశానుసారం రెండు లేదా మూడు రోజుల్లో వారి పేర్లను అధిష్టానం నిర్ణయం ప్రకారం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు. ఎన్నికలలో కార్యకర్తలు శక్తివంతం లేకుండా కృషి చేసి పార్టీ గెలుపుకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మరి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ కొలుమల్లారెడ్డి సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు ఈదర సత్యనారాయణ, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు చల్లా రాజేష్ , భాగవతపు సతీష్ దుర్గారావు కోరం రామారావు బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘన్‌పూర్ మున్సిపల్ అభివృద్ధికి చర్యలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అంచలంచెలుగా అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సుమారు 25పనులు గుర్తించడం జరిగిందని, ఆయా పనులు చేపట్టేందుకు సుమారు రూ.50కోట్లతో ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు.రూ.5కోట్లతో మున్సిపల్ ఆఫీస్, రూ.2కోట్లతో టౌన్‌హల్, రూ.70లక్షలతో ఘన్పూర్ ప్రధాన రహదారి నుండి 100పడకల ఆసుపత్రి వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, రహదారికి ఇరుప్రక్కల డ్రైన్స్‌లతో సిసి రోడ్, రూ.3కోట్లతో బస్టాండ్ ప్రక్కన నుండి గాంధీజీ విగ్రహంవరకు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్‌తో డ్రైన్స్, సిసి రోడ్ నిర్మాణం, రూ.4కోట్లతో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, రూ.1కోటి లతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా పార్క్ అభివృద్ధి పనులు, రూ.2కోట్లతో చాగల్లు, శివునిపల్లిలలో వైకుంఠ ధామాలు, రూ.3కోట్లతో స్టేషన్‌ఘన్పూర్ వైకుంఠధామం, జంక్షన్ల అభివృద్ధికి 1.50కోట్లు, రూ.1కోటి లతో జఫర్గడ్‌కు వెళ్లేరోడ్ నుండి డంపింగ్ యార్డ్ వరకు సింగల్ ఆర్మ్ లైటింగ్‌తో సిసిరోడ్, రూ.7కోట్లతో చేపట్టనున్న పాలకుర్తి వెళ్లేరోడ్, ఎస్సార్ చికెన్, ముదిరాజ్ వాడ, పోచమ్మ దేవాలయం డ్రైన్స్‌ను, రూ.1.50కోట్లతో డంపింగ్ యార్డ్, రూ.80లక్షలతో రైల్వేస్టేషన్, మున్సిపల్ పనులు.రూ.1కోటి లతో జేసిబి, స్వచ్ ఆటోలు, ట్రాక్టర్‌ల కొనుగోలు. రూ.1కోటి లతో రైల్వేస్టేషన్ జంక్షన్ నుండి జగర్ ఘడ్ రోడ్ వయా శివునిపల్లి కుంట వరకు సిసిరోడ్.రూ.2కోట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా నిర్మించనున్న గ్రంధాలయం. రూ.50లక్షలతో ఓపెన్ జిమ్. రూ.4కోట్లతో శివునిపల్లి లో సిసిరోడ్స్, డ్రైన్స్‌రూ.4కోట్లతో చాగల్ సిసిరోడ్స్, డ్రైన్స్, 13,14వార్డ్‌లలో 1కోటి లతో సిసిరోడ్స్, డ్రైన్స్, అలాగే 15వార్డ్‌లో 1కోటి లతో సిసిరోడ్స్, డ్రైన్స్. 16,17,18 వార్డులలో 1కోటి లతో సిసి రోడ్స్, డ్రైన్స్‌మరో 1కోటి లతో 16వ వార్డ్‌లో సిసిరోడ్స్, డ్రైన్స్18,10 వార్డ్‌లలో సిసి రోడ్స్, డ్రైన్స్. 1కోటి లతో సిసి రోడ్స్, డ్రైన్స్‌కు ప్రతిపాదనలు రూపొందించామన్నారు.అత్యవసరమైన పనులకు ప్రాధాన్యత ఇచ్చి మోడల్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్, డ్రైనేజ్, సి.సి.రోడ్స్, ప్రభుత్వ కార్యాలయ భవనాలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి రహదారులు విస్తరణ, జంక్షన్స్ అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ వంటి పనులు చేపట్టి ఘన్పూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చి దిద్దుతామని, ప్రజలు కూడా అభివృద్ధి పనులకు సహకరించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా రంగాచారి

**చిట్యాల, అక్టోబర్ 1 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని చింతలపల్లి ఆలయాల అభివృద్ధి కమిటీని గ్రామస్తుల సమక్షంలో బుధవారం. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బతుకమ్మ ఆట స్థల ప్రాంగణంలో అన్ని కుల సంఘాలు ,యువజన సంఘాల ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా శృంగారపు రంగాచారి, ప్రధాన కార్యదర్శిగా అల్లం తిరుపతి, కోశాధికారిగా సామల రమేష్, ఉపాధ్యక్షులుగా పిట్టల రమేష్ ,గుర్రపు రాజు, ఒర్సు భద్రయ్య, ప్రచార కార్యదర్శిగా మూసాపూరి రవీందర్, కార్యదర్శులుగా చేర్ల చందు, తూముల సంజీవ్, గుండా సురేష్, చిలగాని నాగరాజ్, కార్యవర్గ సభ్యులుగా ఒర్సు శ్రీకాంత్, ర్యాకం రవీందర్, బుర్ర నరేష్, సాధుల రవీందర్ ,పిట్టల రామచందర్, మూసాపూరి రమేష్, కోడెల రవి, పెరుమాండ్ల రాజు, చిలుముల రాజేందర్, టేకు రవి మేడిపల్లి రాజు ,ముఖ్య సలహాదారులుగా చింతల రమేష్ ,అల్లం రవీందర్ ,ఆకుల రవీందర్, పిట్టల రాజమోళి ,బుర్ర శ్రీధర్, ఆకుల హరీష్, మూసాపూరి సాయిలు, కోడెల రాయమల్లు, కొక్కుల రాములు, ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు ఈ కమిటీ చింతలపల్లి గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధి కోసం పని చేస్తుందని గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రంగాచారి మాట్లాడుతూ చింతలపల్లి గ్రామంలో ఉన్న ఆలయాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని గ్రామస్తుల సహకారంతో ఆలయాలను ఉన్నతిలో అభివృద్ధి పరిచే విధంగా నడుచు కుంటానని రంగాచారి ప్రమాణం చేశారు. తనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులందరికీ రంగాచారి కృతజ్ఞతలు తెలిపాడు.

## ఎస్సి అభివృద్ధి అధికారిగా కనపర్తి సుకీర్తి

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



భూపాలపల్లి జిల్లాకు గ్రూప్-1 ద్వారా ఎస్సి అభివృద్ది అధికారిగా నియమితులైన కనపర్తి సుకీర్తి జై భీం మంగళవారం విధుల్లో చేరారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుకీర్తిని అభినందించారు. నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఎస్సి వసతి గృహాల్లో ఉండి విద్యాభ్యాసం చేస్తుంటారని నిబద్ధతో సేవలందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

# తన జీవితాన్ని దేశంకోసం ధారపోసిన మహానీయుడు గాంధీ

**-సత్యాగ్రహంతోనే తెల్లదొరలను తరిమికొట్టిన యోధుడు**

**-అహింసను ఆయుధంగా చేసుకొని పోరాడిన గాంధీ**

**-నేడు మహాత్మ గాంధీ జయంతి**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

అహింస, సత్యాగ్రహంతోనే హింసను జయించి, తన జీవితాన్నే దేశం కోసం ధారపోసిన మహనీయుడు మహాత్మ గాంధీ. గాంధీ 1869అక్టోబర్2న గుజరాత్‌లోని పోరుబందర్‌లో జన్మించారు. ఇతని పూర్తి పేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. తండ్రి కరమ్‌చంద్‌గాంధీ, తల్లి పుత్లీబాయి. రాజ్‌కోట్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశాడు. గాంధీ చిన్నతనంలో చూసిన సత్యహరిశ్చంద్ర, శ్రవణ కుమారుడు నాటకాలు అతనిపై ఎంతో ప్రభావాన్ని చూపాయి. భవనగర్‌లో ఉన్నత విద్యను అభ్యసించి బారిష్టరు చదవడానికి ఇంగ్లాండ్ వెళ్లాడు. తిరిగి వచ్చిన తర్వాత బొంబాయిలో న్యాయవాద వృత్తి చెపట్టాడు. వృత్తిలో భాగంగా దక్షిణాఫ్రికా వెళ్తున్న క్రమంలో ఆంగ్లేయులు నల్లజాతీయుడనే ద్వేషంతో అవమానించి రైలు నుండి దింపివేశారు. వారు చేసిన అవమానాన్ని భరించలేక నల్లజాతీయులందరిని కూడగట్టి సత్యగ్రహం చేసి అక్కడి ప్రజలలో రాజకీయ, సామాజిక స్పృహ కలించాడు. స్వదేశానికి తిరిగి వచ్చాక భారతదేశ పరిస్థితులను గమనించి స్వాతంత్ర్య సాధనే లక్ష్యంగా ఆనాటి ప్రముఖులు గోఖలే, తిలక్ తదితరు లతో కలసి ఉద్యమాన్ని ప్రారంభించాడు. అందులో ముఖ్యంగా సహాయ నిరాకరణ, విదేశి వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమాలు నిర్వహించి అనేకసార్లు జైలుకు వెళ్లారు. అతనికి చిన్నతనంలోనే కస్తూరిబాయితో వివాహం జరుగగా ఆమె కూడా అతని ఉద్యమాలకు తొడుగా నిలిచింది. గాంధీజికి భార్యవియోగం జరిగినప్పటికి స్వాతంత్రోద్యమాన్ని విడువలేదు. దేశ స్వాతంత్ర్యం కోసమే తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు మహాత్మగాంధీ. గాంధీజీ నడిపిన అహింస పోరాటం ఫలితంగానే 1947ఆగస్టు15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. దేశ స్వాతంత్ర్యం కోసం ఆహర్నిశలు కృషిచేసిన గాంధిజీ ప్రార్ధనా మందిరంలో ఉన్న సమయంలో 1948జనవరి 30 నాధూరాం గాడ్సె గాంధిజిని కాల్చి చంపాడు. ఆనాడు ఆయన స్థాపించిన సబర్మతి ఆశ్రమం, వార్ధా ఆశ్రమం ఆయన ఆశయాలకు ప్రతిరూపాలుగా నిలిచాయి. జీవన విధానంలో సత్యం, అహింస, శాంతి ఉత్తమ మార్గాలని ధృఢంగా నమ్మి ఆచరించిన మహనీయుడు గాంధీ. జాతిపితగా, మహాత్ముడిగా భారతీయుల హృదయాల్లో శాశ్వతంగా నిలిచారు. అదే విధంగా ప్రపంచ మేధావుల్లో గాంధీ ముందువరుసలో ఉంటారు. గాంధీ జన్మదినం సందర్భంగా నేడు దేశమంతటా పండుగ వాతావరణంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించుకుంటారు.



## యువకుడిపై దాడి కేసులు ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్1, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్న వాసిరెడ్డి రాము అనే యువకున్ని ఇల్లందు పట్టణానికి చెందిన కందుకూరి మధు అతని స్నేహితుడు రాజ్‌కుమార్ అనే ఇద్దరు వ్యక్తులు తన రూమ్‌కు వచ్చి అనుచిత మాటలు మాట్లాడుతూ దాడికి దిగి చంపుతామని బెదిరించారని తెలిపారు. సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాము ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మహబూబాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు.

## హిందువులకు పవిత్రమైన పండుగ విజయదశమి

**-నేడే దసరా పర్వదినం**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

హిందువులకు పవిత్రమైన పండుగ విజయదశమి. దసరా ముందు తొమ్మిది రోజులు ప్రజలు దుర్గామాతను నెలకొల్పి ఒక్కో రోజు ఒక్కొవిధంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. పదొవ రోజు దసరా పర్వదినాన్ని జరుపుకుంటారు. చరిత్ర పరంగా రాముడు రావణసురునిపై గెలిచిన సందర్భమే గాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు కావడంతో ప్రజలు తమ ఆయుదాలకు పూజలు చేస్తుంటారు. అదేవిధంగా దుర్గాదేవి మహిషాసుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతన్ని వదించి జయాన్ని పొందిన సందర్భంగా విజయదశమిని జరుపుకుంటారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పాలపిట్టను తిలకించి జమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి ఆకులను తమ వెంట ఉంచుకుంటారు. అదేవిధంగా రావణసుర వధ నిర్వహిస్తారు. దీంతో దసరా ముగుస్తుంది.

## అన్ని సీట్లలో పోటీచేస్తాం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 01 ః

స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు మండలంలోని అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ, 14 పంచాయతీల్లో పోటీచేస్తామని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని క్యాడర్ అంతా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అన్ని స్థానాల్లో సీపీఐ పోటీలో నిలబడుతుందన్నారు. ఎన్నికల్లో పొత్తులు ఉన్నాలేకున్నా పోటీలో నిలుస్తుందన్నారు. మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, వై.రాంగోపాల్, సోందె కుటుంబరావు, సర్వర్, వీరయ్య, భిక్షం, జీవీ, సీతారాములు, నిర్మల, సుజాత, రమేష్, దశరథం, వేర్పుల నరేష్, బాడిశ సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాదించిన విజయానికి ప్రతీక విజయదశమి

**-మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన**

**-బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి**

బయ్యారం, అక్టోబర్1, ప్రభాతవార్త:



చెడుపై మంచి సాదించిన విజయానికి ప్రతీకగా విజయదశమి వేడుకలను జరుపుకుంటామని బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి అన్నారు. విజయ దశమిని పురస్కరించుకొని బుధవారం ఆయన మాట్లాడుతూ దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించుకొని జమ్మి వృక్షానికి పూజ చేసి జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకొని వారి ఆశీర్వాదం తీసుకుంటారన్నారు. ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా సామాజిక సామరస్యం వెల్లివి రుస్తుందన్నారు. మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాదించాలనే జీవన తాత్వికతను విజయ దశమి తెలియజేస్తుందన్నారు. ఈ సందర్భంగా బయ్యారం మండల ప్రజలకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## మొక్కజోన్నకు మద్ధతు ధర కేటాయించాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్1, ప్రభాతవార్త:



రాష్ట్రంలో రైతులు పండించే మొక్కజోన్న పంటకు క్వింటాల్‌కు రూ.3వేలు ఇవ్వాలని, అలాగే యాసంగి వరి ధాన్యం క్వింటాకు బోనస్‌గా 500ను వెంటనే చెల్లించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్నచంద్రన్న డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రూ.500బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం హామితో అనేక మంది వరిపంటను సాగుచేశారని ఇప్పటి వరకు వారికి బోనస్ అందలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటి అమలులో చిత్తశుద్దిని ప్రదర్శించడం లేదన్నారు. గత ప్రభుత్వాల బాటలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి వల్ల మొక్కజోన్న, వరి పంటలు దెబ్బతిన్నాయని దీనికి తొడు యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందుల పాలు చేశారన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతల పట్ల కరుణించడం లేదని రైతులు ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఆవుల కట్టయ్య, జక్కుల యాకయ్య, వెంకటయ్య, కేశవులు, మోష తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## బిజినెస్‌లో పెట్టుబడి పెట్టించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్1, ప్రభాతవార్త:

బిజెనెస్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి మోసం చేసిన వ్యక్తిపై బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పత్తిపాక పరిధిలో బత్తుల రవికిరణ్ తండ్రి లక్ష్మిపతి అనే వ్యక్తి తన ఆఫీస్‌లో డేటా ఎంట్రీ జాబ్ చేస్తున్న యువతితో ఒక కొత్త బిజినెస్ పెడుతున్నానని ఆ బిజినెస్‌లో పెట్టుబడి పెడితో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఆ యువతి చేత సుమారు 6లక్షల వరకు పెట్టుబడులు పెట్టించుకొని కొద్ది రోజుల వరకు డబ్బులు పంపించి ఆ తర్వాత డబ్బులు పంపడం ఆపివేశాడు. ఏమిటని అడుగగా తన అకౌంట్ ఫ్రీజ్ అయిందని క్లియర్ అవగానే పంపిస్తానని చెప్పాడు. అప్పటి నుండి ఎన్నిసార్లు అడిగినా ఏదో ఒక సాకులు చెబుతూ తప్పించుకొని తిరుగుతున్నాడు. మాయమాటలు చెప్పి బిజినెస్‌లో పెట్టుబడి పెట్టించి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన బత్తుల రవికిరణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యువతి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా సాయుధ దళ కర్యాలయంలో ఆయుధ పూజ

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



విజయదశమిని పురస్కరించుకొని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఏ.ఆర్ డిఎస్పిలు శ్రీనివాస్, విజయ ప్రతాప్, టౌన్ డిఎస్పి తిరుపతిరావులు జిల్లా సాయుధ కార్యాలయంలో బుధవారం ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగ ముందు ఆయుధ పూజ నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాదించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. సమాజంలో చెడును తరిమికొట్టేందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషిచేస్తుందన్నారు. జిల్లా ఎస్పి తరుపున పోలీస్ సిబ్బందికి, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, రూరల్ సిఐ సర్వయ్య, ఆర్.ఐలు అనిల్, సోములు, భాస్కర్, భాస్కర్, నాగేశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల తేదీలు ఖరారు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో త్వరలో జరిగే స్థానిక ఎన్నికల తేదీలను ఖరారు చేశారు. ఫేస్‌ల వారిగా వివరాలు వెల్లడించారు.

**మొదటి ఫేస్‌లో:**

బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండలాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అక్టోబర్ 10న నామినేషన్ల స్వీకరణ, 23న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5వరకు పోలింగ్ ఉండనుంది.

**రెండవ ఫేస్‌లో:**

డోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సీరోలు మండలాల్లో ఎన్నికలు జరుగనున్నాయి. రెండవ ఫేస్‌లో అక్టోబర్ 13న నామినేషన్ల స్వీకరణ, 27న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5వరకు పోలింగ్ ఉండనుంది.

## ఎన్నికల కోడ్ అమలుతో

### ప్రశ్నార్థకంగా జెండా ఆవిష్కరణ

**గార్ల, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని మసీద్ సెంటర్‌లో పోలీస్ బండలపై నిర్మించిన గద్దెపై నిజాం నవాబు కాలం నుండి జాతీయజెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుంది. ప్రస్తుతం ఎన్నికల కోడ్‌తో జాతీయ జెండా ప్రశ్నార్థకంగా మారింది. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా గార్లలో దసరా పర్వదినాన మేజర్ గ్రామపంచాయతీ ప్రథమ పౌరుడు జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా ఉంది. సర్పంచ్‌ల పదవి కాలం ముగియడం, మరోవైపు స్థానిక ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నిజాం నావాబుల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న జాతీయ జెండా ఆవిష్కరణకు బ్రేక్ పడనుంది. దీంతో ఆనవాయితీగా వస్తున్న జాతీయ జెండా ఆవిష్కరణను చూడాలన్న కొరిక మండల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులకు నిరాశే మిగలనుందా..?

## మహిషాసురమర్ధినిగా అలరించిన బండారు సాన్విజ

**తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బండారు నరసింహారావు, ప్రసన్నల పుత్రిక బండారు సాన్విజ మహిషాసురమర్ధినిగా ఆలపించిన కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వేమిశెట్టి విజయలక్ష్మి, హేమలత కొత్తూరు రాధిక, బండారు లక్ష్మి, జవ్వాది నీలిమ, లత, నంబూరి రమాదేవి, గుర్రం మాధవి, సింధు పాల్గొని ఆశీర్వదించారు.

## ఎంబిబిఎస్ సాధించిన జాస్మిన్

**పెనుబల్లి, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని లంకపల్లికి చెందిన షేక్ జాస్మిన్ ఎంబిబిఎస్ సీటు సాధించింది. జాస్మిన్ తండ్రి పెనుబల్లిలో మీ సేవా నిర్వహిస్తుండగా జాస్మిన్‌ను ఉన్నత చదువులు చదివించడం కోసం కుటుంబం చేసిన కృషి ఫలించింది. జాస్మిన్ 4 నుండి 9 వరకు గౌతమ్ స్కూల్, 10 జిల్లా పరిషత్ కాకర్లపల్లి, ఇంటర్ ఎలైట్ మెడికల్ అకాడమిలో చదవగా మెడిసిన్‌లో తెలంగాణలో 4434 ర్యాంక్ రావడంతో ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈ సందర్భంగా జాస్మిన్‌ను పలువురు నాయకులు కుటుంబ సభ్యులు జాస్మిన్‌ను అభినందించారు.

## అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే



**తల్లాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్సూరు తండాలో దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద ఆమె పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, కటికి కిరణ్‌కుమార్, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల కేసు నమోదు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 01 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరుఓసీలో ఆఫ్‌లోడింగ్ పనులు నిర్వహించుటకు ఇటీవల టెండరు పొందిన గౌరవ్ ఓబీ కంపెనీలో పనిచేసే ఓ మహిళపై ఆ కంపనీ మేనేజర్ కిషోర్ లైగింక వేధింపులకు పాల్పడ్డాడని మంగళవారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సీఐ పాటి నాగబాబు బుధవారం తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి

### విజయ దుందుభి మోగించి పార్టీ అధినేత కేసిఆర్ కు కానుకగా ఇవ్వాలి మండల బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపు



**కామేపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలో కొత్తలింగాలలో బి ఆర్ ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం బుధవా రం నిర్వహించారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ మా జీ శాసన సభ్యురాలు, నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ బానోత్ హరిప్రియ పాల్గొని మాట్లాడుతూ కామేపల్లి మండ లంలో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థులను



ఎన్నుకోవడం తో పాటు వారిని గెలిపించే దిశగా అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు మండలంలో వివిధ గ్రా మ పంచాయతీల నుండి వచ్చిన ముఖ్య నాయకుల నుండి అభిప్రాయాలను తెలు సుకొని వారికి పలు సూచనలు, సలహాలు చేయడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్ని కలలో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను పార్టీ ఆధ్వర్యంలో గెలిపించి పార్టీ అధినే త కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని సమిష్టిగా సమావేశంలో తీర్మానం చేయ డం జరిగింది. ఈ సమావేశంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చ య్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లెం పాటి శ్రీనివాసరావు, సామ మోహనరెడ్డి, మండల నాయకులు తీర్థాల చిదంబర రావు, బోడేపూడి వీర ప్రతాప్, కాట్రాల రాం బాబు, అజ్మీర రాజు, నునావత్ సూర్య, మూడ్ కృష్ణ ప్రసాద్, రాయల వెంకన్న, కొనకాంచి శంకర్ రావు, జాటోత్ జాయ్ లూసి, జర్పల భగవాన్, ఆదూరి ప్రసాద్, పాలెం మధు, చిప్పలపల్లి శ్రీనివాస్, బత్తు ల పుల్లయ్య, గుండ్ల రవిబాబు, దేవుండ్ల కృష్ణయ్య, మంద రాజు, పుచ్చకాయల ఉద య్, ముత్యం రామకృష్ణ, శెట్టి శ్రీనివాసరా వు, గుజ్జర్లపూడి సత్యనారాయణ, కె. రాం బాబు, బానోతు మంగు తదితరులు పాల్గొన్నారు.

## కొండచిలువ ప్రత్యక్షం..

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో బుధవారం రాత్రి ఓ కొండచిలువ కనిపించి స్థానికులను భయాందోళనకు గురిచేసింది. కాలనీలోకి ప్రవేశించిన కొండచిలువను చూసిన స్థానికులు భయంతో దానిని చంపారు. కాలనీలో పిచ్చి మొక్కలు పెరిగిపోవడం వల్లే పాములు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు.

## ఎన్నికల కోడ్ అమలుపై ఫోకస్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమలుపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. రాజకీయ పార్టీల నాయకులు సభలు, సమావేశాలు నిర్వహించాలన్న ర్యాలీలు చేపట్టాలన్న అనుమతి తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇక కొత్తగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు జరగవు. ఇంతవరకు గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తే పనులు మాత్రం కొనసాగించవచ్చు. ప్రారంభోత్సవాలు మాత్రం చేయకూడదు. గోడలపై రాజకీయ పార్టీల నాయకులు వ్రాయించిన రాతలను చెడిపి వేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు ఉంచడం లేదు. కొత్త పనులు చేపట్టకుండా నిఘా ఉంచారు. ప్రభుత్వ పథకాలు మంజూరు గ్రౌండింగ్ చేయకుండా చూస్తున్నారు. స్టేజ్ 1, స్టేజ్ 2 అధికారులకు శిక్షణ ఇచ్చారు. బుధవారం పీవోలు, ఏపీఓ ల కు మండల స్థాయిలో శిక్షణ ఇచ్చారు. అధికారులు మాత్రం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు విషయంలో పూర్తిస్థాయి ఫోకస్ పెట్టారు.

# తొర్రూరు వార్త

## మండలం ఏర్పాటు చేసిందే బిఆర్ఎస్

**ఇనుగుర్తి అక్టోబర్ 1 ప్రభాతవార్త ఇనుగుర్తి**



మండలం తెచ్చుడో శంకర్ నాయక్ చచ్చుడో అని తెగించి కొట్లాడి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహకారంతో మండలం సాధించామని అసలు మండలం ఏర్పాటు చేసిందే బిఆర్ఎస్ పార్టీ అని మండలం బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ రాష్ట్ర నేత వద్దిరాజు కిషన్ మిల్లులో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇనుగుర్తి మండలంగా ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రజల ఆకాంక్ష అని ఈ ప్రాంత ప్రజల అవసరాలు ఆవశ్యకతతో మండల ఏర్పాటుకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పై అనేక ఒత్తిళ్ల తెచ్చి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎంతో కృషి చేశారని అలాంటి వ్యక్తిని విస్మరించడం మంచి పద్ధతి కాదని విమర్శించారు ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, టౌన్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, మాజీ సర్పంచ్ లు దార్ల రామ్మూర్తి, అరుణ హరిచంద్, మామిడి శోభన్, రామన్న నాయక్, బానోతు నరేష్, మాజీ ఎంపిటిసి పింగిలి శ్రీనివాస్, మంగ్యా నాయక్ పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగయ్య, రాయిలి ఉప్పలయ్య, మునిగంటి కుమార్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, శ్రీధర్, మలిశెట్టి రవి, యాకూబ్, రజనీకాంత్, భాస్కర్ వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు

**నరసింహులపేట అక్టోబర్ 1 ప్రభాతవార్త**



మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మహాష్టమి, మహిసమర్ధిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొల్పబడిన దుర్గామాత అమ్మవారికి కాంగ్రెస్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఒరుగంట శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఒరిగంటి రజిత, ఐశ్వర్య, పూజ, సహస్ర, మురళి, పవన్, చరణ్, రోహిత్ పాల్గొన్నారు.

## రైతులకు అందని బోనస్

**నడిగూడెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

యాసంగి సీజన్ కు సంబంధించి రైతులకు ఇంతవరకు బోనస్ ఇవ్వలేదని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో ఇక బోనస్ వచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. క్వింటాల్ సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి ఇంతవరకు ఇవ్వకపోవడంతో రైతుల ఎదురుచూస్తున్నారన్నారు.

## రావణాసుర వధ విజయవంతం చేయాలి

*కేసముద్రం,అక్టోబర్ 1, (ప్రభాత వార్త):*

పూలే సెంటర్ నందు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రావణ వధ వేడుకలో ప్రజలందరూ పార్టీలకు అతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ ఉత్సవ ఏర్పాట్లలో వివిధ పార్టీల నాయకులు మేకల వీరన్న యాదవ్, నీలం దుర్గేష్, అంబటి మహేందర్ రెడ్డి,రావుల శ్రీనాథ్ రెడ్డి, బట్టు శ్రీనివాస్ ,ఎన్న మాల ప్రభాకర్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కముటం శ్రీనివాస్, బో నగిరి ఉపేందర్, గాంధీ వెంకట్ రెడ్డి, చిట్ల సంపత్,



కత్తెరసాల శ్రీనివాస్, కీర్తి సురేందర్, అజ్మీరా రమేష్,మాసాడి శ్రీనివాస్,వల్లందాస్ రవి, సంకె పెల్లి శ్రీనివాస్ రెడ్డి, భానోత్ బాలు పాల్గొన్నారు.




## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*కొత్తగూడ అక్టోబర్ 01 ప్రభాత వార్త :*

మండలం కోనాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యం వలన మరణించిన షబ్బీర్, కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు ఆశ్రమ ఉన్నత పాఠశాల సాదిరెడ్డిపల్లి లో చిన్నప్పటినుండి చదువుకున్న 2000 2001 టెన్త్ బ్యాచ్ మిత్రులు బాల్య స్నేహితులు అందరూ కలిసి రెండు కుటుంబాలకు 20000 రూపాయలు ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాల కు చేదోడువాదడుగా ఉంటామని స్నేహితులు అందరూ ప్రకటించడం జరిగింది ముందుగా వారి మృతి పట్ల రెండు నిమిషాలు మోనం పాటించి



శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో20002001 సంవత్సరంలో ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## రావణాసుర వధ కార్యక్రమానికి సాయం

*కేసముద్రం, అక్టోబర్ 1, (ప్రభాత వార్త):*



ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ తన వంతు సాయం అందించారు. ఇందు కొరకు రావణాసురుడి భారీ కటౌట్ ను తన సొంత డబ్బుతో నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా కలిసి దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ క్లబ్ అధ్యక్షులు తండా సంపత్, ఉపాధ్యక్షులు పలస రాకేష్,రావణాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎటురోజు పరిపూర్ణ చారి, ఉపాధ్యక్షులు తండా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోమకుల రమేష్, పబ్బతి సారంగం, శాగంటి రాములు, ముదురుకోళ్ల రమేష్, అడప రమేష్, ఎండి షబ్బీర్, ప్రవీణ్, శ్రీకాంత్, గంట రవి, సతీష్ పాల్గొన్నారు.

# దేశానికి ఉపయోగపడే సమాజం కోసం కృషి

*గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

భారతదేశానికి ఉపయోగపడే సమాజాన్ని తయారు చేయడం కోసం ఆర్ఎస్ఎస్ అహర్నిశలు కృషి చేస్తున్నదని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గూడూరులో బుధవారం నిర్వహించిన స్వయంసేవకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ఈ వందేళ్ల అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ నేడు ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఎదిగి నిలబడిందన్నారు. వ్యక్తి నిర్మాణ కార్యాన్ని శాఖ మాధ్యమంగా చేపట్టి లక్షలాది మంది స్వయంసేవకులను కార్యదీక్షాపరులుగా తయారు చేస్తున్నదని, భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చుకోవడం కొరకు నిరంతరం పనిచేస్తున్నదని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఇప్పటివరకు ఎన్నో విజయాలను సాధించినప్పటికీ సమాజానికి చేయాల్సిన పని ఇంకా చాలా ఉందన్నారు. ప్రమాదంలో పడుతున్న కుటుంబ వ్యవస్థను బాగుపరిచి భావితరాలకు అందించే పనిని ప్రతి కుటుంబం ఆచరించాలని కోరారు. సమాజంలో సమరత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఈ దేశానికి ప్రమాదకరంగా మారిందని, వాతావరణాన్ని కలుషితం చేస్తున్న ప్లాస్టిక్ వాడకానికి ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. నీటిని అవసరానికి



అనుగుణంగానే వాడుకుంటూ విస్తృతంగా చెట్లను పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. స్వదేశీ జీవన విధానాన్ని, స్వభాషను, స్వవేశాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. విదేశీ విశ సంస్కృతికి ఆకర్షితులు కావద్దన్నారు. ఈ సందర్భంగా స్వయంసేవకులు విజయదశమి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవహ పింగిలి శ్రీనివాస్, పర్వతోజు నరేష్‌శాస్త్రి, నలమాస వెంకన్న, డాక్టర్ సురేందర్, రాసమల్ల యాదగిరి, మేర్గు రాజు, నల్లతీగల మహిపాల్, మంతపురం నర్సయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కొత్తగూడ అక్టోబర్ 01 ప్రభాత వార్త :*

పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండలంలోని పోగుళ్లపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి లక్ష్మీ నారాయణ సార్ శ్రీనివాస్, సురేందర్, మదన్, రవీందర్ సార్, ఎస్సై రాజేందర్, పూల్ సింగ్, శంకర్, కిరణ్, ప్రవీణ్, సంతోష్, దేవేందర్, పవన్, స్వామిరాజ్, వీరన్న, శ్రీలత, సరిత, దేవకి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిషాసురమర్థినిగా అమ్మవారు



*గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు బుధవారం మహిషాసురమర్థినిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు ఉత్సవాలు నిర్వహిస్తున్న మండపాల వద్ద అమ్మవారి విగ్రహాలను నీలం, ఎరుపు రంగు వస్త్రాలతో అలంకరించి మహిషాసురమర్థిని దేవిగా భక్తులు పూజలు నిర్వహించారు. గూడూరు శివాలయం, సాయిబాబా మందిరం, నర్సంపేటరోడ్డులోని మండపం వద్ద, మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాలలో కూడా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో బుధవారం అమ్మవారిని మహిషాసురమర్థిని కొలిచి పూజలు నిర్వహించారు.

# కాస్తులో ఉన్న రైతులకు హక్కుపత్రాలివ్వాలి

*గూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త*



నిరుపేద రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికీ ప్రభుత్వం హక్కు పత్రాలు జారీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి నాగయ్య డిమాండ్ చేసారు. గూడూరులో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హక్కుపత్రాలు లేకపోవడం వల్ల పోడురైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం నుండి అందాల్సిన రైతుబంధు, రైతుబీమా, ఇతర రాయితీలు అందడం లేదన్నారు. ఏజెన్సీలోని రైతులు తమ పంటలను అమ్ముకోవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వని క్రమంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్దెత్తున ఆందోళనకు దిగుతామన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాటాపురం ముత్యాలమ్మరోడ్డు ఎప్పుడు బాగుపడునో,

**రోడ్డుమ్మతును పట్టించుకునె వారెవరొ,, అవస్థలు పడుతున్నభక్తులు**



*మేడారం ప్రభాతవార్త*

02 మండలంలోని కాటాపురం ముత్యాలమ్మ దేవతకు వెల్లె రోడ్డు గుంతలు, బురదమయంగా మారింది. దేవతలకు మొక్కులు ఇచ్చేందుకు వెల్లేందుకు బురదల్లోంచి వెల్లుచున్నారు. ఈవిషయన్ని అధికారుల దృష్టికి తీసుకెల్లినప్పటికి పట్టించుకోవడం లేదంటున్నారు. మండల అధికారులు దృష్టిపెట్టి ఇప్పటికైనా పట్టించుకోవాలని కోరుతున్నారు మండలంలోని ముత్యాలమ్మ గుడికి వెల్లేరోడ్డు ఆ ఊరికి ముఖ్యమైన రోడ్డు అయినందున బాగుచేయలని కోరుతున్నారు. ఈగ్రామంలో ఏశుభకార్యమైన ముత్యాలమ్మకు మొక్కులు సర్పించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలోని ఐలాపురం, బెస్తగూంపు, గౌడకాలని,బొ్డాయిగుంపు, పెరకవాడ, ఎస్సీ కాలని, కెసి ఆర్ కాలని క్రాస్ రోడ్డు, బైపైకిల్ లనుంచి దేవతకు మొక్కులు సమర్పించుటకు కోళ్లు, సమర్పించి చీరె, సారె, పసుపు, కుంకుమలను సమర్పించుకుంటూరు. రోడ్డుబాగుగా ఉంటె ఇబ్బందులు

# నేడు ' దసరా'



**చెడుపై మంచి సాధించిన విజయం**

**దుర్గామాత నవరాత్రోత్సవాల**

**చివరిరోజు**

**జమ్మిచెట్టు పూజ,రావణ**

**వధ,మహిషాసుర రాక్షసునివధ**

**పాండవుల విజయం,ఆయుధ పూజలు**

**విజయ దశమి గురించి చెప్పుకునే**

**విషయాల ప్రత్యేకం**

**నెల్లికుదురు,అక్టోబర్ 1,ప్రభాతవార్త**

దసరా పండుగ అంటే ఏమిటీ? ఈ పండుగను ఎందుకు జరుపుకోవాలి ! అసలు ఈ పండుగ విశిష్టత ఏమిటీ..అనే కొన్ని ప్రశ్నలు నేటితరం యువతీ,యువకుల నుండి విన్పిస్తున్నా సందేహాం.కొంతమంది దసరా పండుగ అంటే సరదాగ గడుపడం,విందు చేసుకోవడం అనే ఫన్నీ అంశాలను చెప్తుంటారు.అయితే అసలు ఈ పండుగ వెనుకున్న ఉద్దేశ్యం ఏమిటీ ?దసరా పండుగ చారిత్రక నేపధ్యం ఏమిటీ? పురణాల ద్వార పండితులు చెప్పె విషయాలను కొంత సమయం వెచ్చించి తెలుసుకోవాల్సిన అసరం ఎంతైనా ఉంది.

హిందువులు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో దసరాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పురణాలు చెప్తున్నాయి,ఆశ్వీజ మాసంలో జరుపుకునే మాసంలో ఈ పండుగను పది రోజులు జరుపుకుంటారు.చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగకు విజయదశమి అని పిలుస్తారు.దసరాకు ముందు తొమ్మిది రోజులు నవరాత్రులు దర్గామాత పూజ నిర్వహించడం,అతదువరి అంటే దశమిరోజు 'దసరా'గా నిర్వమించుకుంటామని చెబుతారు.దసరా పండుగ రోజులో రావణవద,జమ్మిచెట్టుకు పూజ చేయడం అచారంగా ఉందని,జగన్మాత దుర్గాదేవి మహిసాసురుడనే రాక్షసున్ని తొమ్మిది రాత్రులు యుద్దం చేసి వధించినందున 10వ రోజున ప్రజలంతా సుఖసంతోషంతో పండుగ జరుపుకుంటారనేది పురాణం.బ్రాహ్మదేవుని వరాల చేత వరగర్వితుడూన మహిసాసూరుడు దేవతలతో యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడని ఆద్యాత్మిక గ్రందాలు చెప్పున్నాయని పండితుల మాట.

**దుర్గాదేవి త్రిమూర్తుల అంశ :**



దేవేంద్రుడు త్రిమూర్తులతో మొరపెట్టుకోగా మహిసాసూరునిపై వారిలో రగిలిన క్రోదాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది,త్రిమూర్తుల తేజస్సు తో కేంద్రీకృతమై ఒక్క స్త్రీ రూపమై జన్మించింది.శివుని తేజము ముఖముగా,విష్ణువు తేజము బాహువులుగా,బ్రహ్మతేజము పాదాలుగా కలిగిన మంగళమూర్తిగా అవతిరించిన దుర్గాదేవి 18 భాహులను కలిగి,మెదదు శివుని శూలమును,విష్ణువు చక్రమును, ఇంద్రుని వజ్రాయిదమును, వరుణదేవుని పాశము,బ్రహ్మదేవుని అక్షమాల ,హిమవంతుని కమండలము,సింహామునకు వాహనంగా ఇచ్చారని ఇలా సర్వదేవతల ఆయుదాలను సమకూర్చుకుని మహిసాసూరుని సైన్యంతో తలపడి భీకరమైన యద్దాన్ని చేసి మహిషున్ని సంహారించినందున ఈరోజును దసరా పర్వధినంగా విజయ దశమిగా పిలుస్తుంటానేది సాదారణం.

**విజయదశమి ప్రత్యేకత,దసరా రోజు ఏమి చేయాలి :**

మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మణులు, పండితులు వెల్కూచి చంద్రప్రకాష్ శర్మ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ..విజయదశమి రోజు శ్రవణ నక్షత్రం ఉంటుందని,నక్షత్ర మండలంలో శ్రవణ నక్షత్రం చెవి ఆకారంలో ఉంటుందని,కనుక ఈ రోజున కొత్త పనులకు నాంది పలుకడం,జమ్మి చెట్టును పూజించడం లక్ష్మీవరప్రదం,ఎందకంటే శమీ వృక్షం సువర్ణవర్షం కురిపిస్తుందని పురాణాల్లో ఉంది.అలాగే జమ్మిచెట్టు ఆకును ఇంట్లోని పూజస్థలంలో,నగదు పెట్టెల్లో ఉంచుతే ధనవృద్ది జరుగుతుందని నమ్మకం విశ్వాసం.విజయదశమినాడు ఉదయాన్నే లేచి తలంటుస్నానాలు చేసి కొత్తబట్టలు ధరించి,మామిడి ఆకు,వివిద రకాల పూల తోరణాలు గుమ్మాలు కట్టుకుని ఇంటిని అలంకరించుకోవాలని,పిండి వంటలకు అరగించిన అనంతరం సాయిత్రం అమ్మవారికి,జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించిన జమ్మిఆకును భద్రపర్చుకుని కుటుంబ సభ్యులంతా ఆనందంగా విజయ దశమి జరుపుకోవడం మంచిది.

**మండల కేంద్రంలో రావణాసూరుని వద ప్రత్యేక కార్యక్రమం :**

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా రోజు దశకంతకుడు రవణాసూరుని వధను జరుపుకోవడంలో బాగంగా మండల కేంద్రదంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దుర్గామాత నవరాత్రుల నిర్వాహకులు జడ్ కెటగిరి సొసైటీ ఆధ్వర్యంలో రావణాసూరుని వధకు సంబందించిన ఏర్పాట్లను భారీ స్థాయిలో చేపట్టారు.కాగ రావణవధ కార్యక్రమాన్ని తిలకించడానికి మండల కేంద్రంతోపాటు మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి తిలకిచ్చే విదంగా విశాలంగా ఏర్పాట్లను ఏర్పాటు చేశారు.రావణవధ కార్యక్రమం భక్తజనులైన ప్రజలకు ఆకర్షనీయంగా నిలివింది.

## మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ది గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములు పదవ రోజుకు చేరుకున్నాయి. పదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం 04 00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారిని మహిషాసు రమర్ధినిగా అలంకరించి పూజారాధనలు జరిపారు. వరాహ పురాణాన్ని అనుసరించి సిద్ధిధాత్రి దుర్గక్రమంలో భోధయనోక్త నవరాత్ర కల్పాన్ననుసరించి శుంభహా దుర్గా క్రమంలోను అమ్మవారికి పూజారాధనలు జరిపారు. ఉదయం అమ్మవారికి వసంతోత్స వం, సాయంకాలం పుష్పరథ సేవ అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ రోజు మధ్యాహ్నం గంటలు 1200లకు నవరాత్ర మహోత్స వాల పూర్ణాహుతి జరిగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందికొండ నర్సింగరావు కుటుంబ సమేతంగా మరియు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా మరియు వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం ధర్మకర్తలు తోనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఒరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుక్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, మూగ శ్రీనివాసరావు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మవిజయదశమి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఆరోగ్యం నింపాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు.

# రెండు విడతలుగా ఎన్నికలు

**- ఎన్నికల నిర్వహణకు సహకరించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, అక్టోబరు 1 ప్రభాతవార్త :**

ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లు, వార్డుసభ్యుల ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు, సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో, సంబంధిత నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈనెల ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలకు ఈనెల 29న షెడ్యూల్ ప్రకటించినందున ఎంపీటీసీ జడ్పిటిసి మొదటి విడత పోలింగ్ 23వ తేదీన, రెండవవిడత పోలింగ్ 27వ తేదీన నిర్వహించనున్నామన్నారు. ఓట్లలెక్కింపు నవంబర్, 11వ తేదీన ఉంటుందన్నారు.అలాగే గ్రామపంచాయతీ ఎన్నికలు మూడువిడతలుగా ఉందని, జనగామ జిల్లాలో రెండు, మూడు విడతలు మాత్రమే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.రెండోవిడత పోలింగ్ నవంబర్ 4వ తేదీన, మూడో విడత నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా విడతల ప్రకారంగా పోలింగ్ నిర్వహించిన రోజునే ఓట్లలెక్కింపు ఉంటుందన్నారు.జిల్లాలోని 12మండలాలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నందున గ్రామీణ ప్రాంతాలలోనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉంటుందన్నారు.జనగామ, స్టేషన్‌ఘన్పూర్ మున్సిపాలిటీలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉండదన్నారు.జడ్పిటిసి 12 మండలాలలో 12 స్థానాలు కాగా, ఎంపీటీసీ 134 స్థానాలకు గాను 783 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటి విడత 6మండలాలైన దేవరుప్పల, పాలకుర్తి, కొడకండ్ల, లింగాలఘనపూర్, చిల్పూర్, ఘన్పూర్‌స్టేషన్ లలో 70ఎంపీటీసీ స్థానాలకు 417పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.రెండవ విడతలో 6మండలాలైన బచ్చన్నపేట, జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, జాఫర్గడ్ మండలాలకు 64ఎంపీటీసీ స్థానాలకు గాను 366పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నవంబర్ 4వ తేదీన నిర్వహించే పోలింగ్‌కు 6మండలాలైన దేవరుప్పల, పాలకుర్తి, కొడకండ్ల, లింగాలగణపూర్, చిల్పూర్, ఘన్పూర్‌స్టేషన్ లలోని



144 గ్రామపంచాయతీలోని 1310వార్డులకు, అదేవిధంగా నవంబర్ 8వ తేదీన పోలింగ్ నిర్వహించే ఆరు మండలాలైన బచ్చన్నపేట, జనగామ, నర్మెట్ట, తరిగొప్పుల, రఘునాథపల్లి, జాఫర్గడ్ మండలాలలోని 136 గ్రామపంచాయతీలోని 1224 వార్డులకు పోలింగ్ జరుగుతుందన్నారు.జిల్లాలో మొత్తం4,01,496 ఓటర్లు ఉన్నారని, అందులో మహిళలు 2,02,963 ఓటర్లు ఉండగా పురుషులు 1,98,525 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతీమండలానికి ఎఫ్.ఎస్.టి. బృందం ఏర్పాటు, జోనల్ అధికారులుగా 41మందిని నియమించడం జరిగిందన్నారు.జిల్లాలో నాలుగు లక్షల 83వేల 231బ్యాలెట్ పేపర్లు అవసరం ఉండగా ఐదు లక్షల 756బ్యాలెట్ పేపర్లు ఉన్నాయన్నారు. బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించడం జరిగిందని ఎన్నికల నిర్వహణకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సమావేశాల నిర్వహణ కొరకు, ఎన్నికల ప్రచారసామాగ్రి ముద్రణ, ర్యాలీల నిర్వహణకొరకు ముందస్తు అనుమతి పొందాలన్నారు. పోలింగ్ నిర్వహణలో పాల్గొనే వివిధపార్టీల ఏజెంట్లు గుర్తింపు కార్డులు పొందాలన్నారు.ఎన్నికలను సజావుగా జరిగేందుకు వివిధరాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలన్నారు.ఈ అఖిలపక్షపార్టీ ప్రతినిధుల సమావేశంలో ప్రతినిధులు జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, ఎన్నికల నోడల్ అధికారులు విక్రమ్ కుమార్, చంద్రశేఖర్, వెంకటరెడ్డి, రఘు, కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.